# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:16 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | శుక్రవారం 4 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


## 4 రాష్ట్రాల్లో ఈడీ సోదాలు



గంజాయి రాణి

## ఆస్తులపై ఈడీ పంజా!

నానక్‌రాంగూడ కేంద్రంగా నడిచిన ం

రాకెట్‌పై మనీలాండరింగ్ దర్యాప్తు

పరారీలోని నీతూ బాయి,

ఆమెకు సంబంధించిన మూడు ప్రాంతాల్లో సోదాలు



2 లో

# కొత్త పింఛన్లకు గ్రీన్ సిగ్నల్.

### అక్టోబర్ నుంచి అమలు



.**అమరావతి:** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ దశల వారీగా కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్టు తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.. అర్హులకు కొత్త పింఛన్లు అందించాలని మంత్రులకు సూచించారు. కేబినెట్ భేటీకి ముందు మంత్రులతో సమావేశమైన లోకేశ్.. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధమై.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అక్టోబరులోగా స్థానిక ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని, ఎన్నికలు వాయిదా పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా త్వరగా పరిష్కరించి.. అన్ని స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మొదట పురపాలక ఆతర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ, అనంతరం పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. స్థానిక ఎన్నికలు వాయిదా పడితే ఫైనాన్స్ కమిషన్ నిధులు నిలిచిపోయి.. రాష్ట్రానికి నష్టం జరుగుతుందనే దురుద్దేశంతో ప్రతిపక్షం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. విద్యాశాఖను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న కుట్రలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మాట వినని అధికారులు, శాఖకు లేదా మంత్రికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించే అధికారుల విషయంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుందామని తెలిపారు. ఇటీవల వివరాలు2లో..

# కొండా సురేఖ బర్తరఫ్

మంత్రివర్గం నుంచి తొలగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం

కొండా సురేఖ వివాదంపై స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

ఈ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని స్పష్టీకరణ

కొండా సురేఖ చేసిన తప్పుల రికార్డు హైకమాండ్ వద్ద ఉందని వ్యాఖ్య

పార్టీ తీసుకునే నిర్ణయానికి ఆమె కట్టుబడి ఉండాలని సూచన



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్ అయ్యారు. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. తక్షణమే మంత్రి కొండా సురేఖను తొలగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అధికారిక సిఫార్సును ఇప్పటికే రాష్ట్ర గవర్నర్‌కు పంపినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం స్పష్టం చేసింది.దీనితో పాటు పలు కీలక నామినేటెడ్ పదవుల్లో ప్రభుత్వం మార్పులు, నియామకాలు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ జి. చిన్నారెడ్డి నియామకాన్ని తక్షణమే రద్దు చేయడంతో పాటు చిన్నారెడ్డి స్థానంలో గద్వాల్ విజయలక్ష్మిని ప్రణాళికా సంఘం నూతన ఉపాధ్యక్షురాలిగా నియమించారు. కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్‌గా మాజీ రాజ్యసభ సభ్యురాలు జి. సుధారాణిని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నెరేళ్ల శారదను నియమించారు.

**సాయంత్రం లోగా సురేఖ మంత్రి**

**పదవి ఊస్టింగ్**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా వివరాలు2లో..

### 2027 వరకు ఎల్‌నినో ముప్పేనా

# భారత్‌పై తీవ్ర ప్రభావం!

100 శాతం కొనసాగింపు అవకాశముందని డబ్ల్యూఎంఓ అంచనా


2026 చివరికి తీవ్ర స్థాయికి చేరే అవకాశం

పసిఫిక్ సముద్రంలో అసాధారణ వేడి

భారత్‌లో ఇప్పటికే 16 శాతం వర్షపాతం లోటు

దేశంలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం

వ్యవసాయం, నీటి వనరులపై ఒత్తిడి ముప్పు




దిల్లీ:వాతావరణ మార్పులపై 'ప్రపంచ వాతావరణ సంస్థ' (డబ్ల్యూఎంఓ) కీలక హెచ్చరిక చేసింది. పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో ప్రభావం వేగంగా బల పడుతోందని తెలిపింది. ఈ ఏడాది చివరి నాటికి ఇది చాలా తీవ్ర స్థాయికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది. అంతేకాదు.. ఎల్‌నినో వివరాలు2లో..

## పెద్ద కాకికే దిక్కులేదు..

పిల్ల కాకులు మొరుగుతున్నాయి

పాలేరు లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

1000 రోజుల సంబరాల సభలో

మంత్రి పొంగులేటి కామెంట్స్



**కూసుమంచి, :** పెద్ద కాకి, అసలు కాకికే దిక్కులేదు.. పిల్ల కాకులు మొత్తుకుం టున్నాయి.. అరుపులకు, తాటాకు చప్పుళ్ళకు ఎవరు భయపడరు.. ఇది ప్రజా ప్రభుత్వం.. ప్రజల కోసం చేసే నాయకులం అంటూ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కూసుమంచి మండలంలో నిర్వహించిన 1000 రోజుల ప్రజాపాలన సంబరాలలో భాగంగా మంత్రి వివరాలు2లో..

### ప్రపంచ దేశాలకు

# అమెరికా షాక్.

-భారత్‌కు ప్రత్యేక హెచ్చరిక-మోదీ-పెజిష్కియన్ భేటీపై అమెరికా నజర్



**న్యూఢిల్లీ:** భారత్-ఇరాన్ భేటీపై అమెరికా ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌ను కలిసిన నేపథ్యంలో ఇరాన్‌కు ఆయుధాలు(సమకూర్చుకోవ డంలో గానీ, అమెరికా ఆంక్షలను తప్పించుకోవడంలో గానీ సహాయం చేయవద్దని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్ తో సహా ఇతర దేశాలను హెచ్చరించారు. పెజెష్కియన్‌తో ప్రధాని సమావేశం గురించి, అలాగే టెహ్రాన్‌తో కొత్త వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి న్యూఢిల్లీ ప్రయత్నిస్తోందా? అనే విషయంపై 'ది బ్రయాన్ కిల్మీడ్ షో'లో బ్రయాన్ కిల్మీడ్‌తో జరిగిన ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌కు సాయం చేసే ఏదేశాలనూ వదలబోమని అమెరికా తేల్చిచెప్పింది.మోదీ -పెజెష్కియన్ భేటీపె అమెరికా ఫోకస్ పెట్టినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇరాన్ లో వాణిజ్యాన్ని విస్తరించాలని భారత్ ప్రకటించిన నేపథ్యంలో అమెరికా మంత్రి రూబియో వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ప్రభుత్వం ఇరాన్‌పై తన ఆర్థిక ప్రచారాన్ని తీవ్రతరం చేసిన నేపథ్యంలో వివరాలు2లో..

# బార్ కౌన్సిల్‌పై సుప్రీంకోర్టు సీరియస్..

నల్సార్ విద్యార్థులకు ఊరట

నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐని ం


ఆహ్వానించడాన్ని వ్యతిరేకించిన విద్యార్థులు

నల్సార్ 2026 బ్యాచ్ విద్యార్థులను

ఎన్‌రోల్ చేయవద్దని బీసీఐ చైర్మన్ ఆదేశం

బీసీఐ అధికారాలు న్యాయవాదులకే

వర్తిస్తాయని, విద్యార్థులకు కాదని తీర్పు



**దిల్లీ:**న్యాయ విద్యార్థులపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే చట్టపరమైన అధికారం భారత బార్ కౌన్సిల్ (బీసీఐ)కు లేదని సుప్రీంకోర్టు గురువారం స్పష్టం చేసింది. ఈ మేరకు నల్సార్ యూనివర్సిటీ విద్యార్థులకు భారీ ఊరటనిస్తూ కీలక తీర్పు వెలువరించింది. బీసీఐ అధికార పరిధి కేవలం న్యాయవాదులుగా నమోదైన వారికి మాత్రమే పరిమితమని, విద్యార్థి దశలో ఉన్నవారికి ఇది వర్తించదని ధర్మాసనం తేల్చి చెప్పిందినల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ కొందరు విద్యార్థులు లేఖ రాశారు. ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించిన బీసీఐ చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా, మూడు రోజుల్లోగా నివేదిక సమర్పించాలని నల్సార్ వైస్-ఛాన్సలర్‌ను ఆదేశించారు. అంతటితో ఆగకుండా, నల్సార్ 2026 బ్యాచ్‌కు చెందిన ఏ విద్యార్థినీ న్యాయవాదిగా నమోదు చేసుకోవద్దని దేశంలోని అన్ని వివరాలు2లో..

# డాలర్‌పై రూపాయి దెబ్బ..



.. ఏకంగా 47 పైసలు లాభం!

94.26 వద్ద ట్రేడింగ్ ప్రారంభం

భారీగా తరలివచ్చిన విదేశీ నిధులే ప్రధాన కారణం

ఆర్‌బీఐ అంచనాలను మించి 136 బిలియన్

డాలర్ల సమీకరణ

### ప్రకటనల్లో మంత్రుల

# ఫొటోలు ఉండాల్సిందే

వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ


ప్రకటనల్లో కనిపించని మంత్రి నిమ్మల ఫొటో

నిమ్మల ఫొటోను

ముద్రించకపోవడాన్ని తప్పుబట్టిన చంద్రబాబు

భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం

కాకూడదని ఆదేశం



**అమరావతి, :** సమన్వయ లోపంతో వివిధ కార్యక్రమాలకు ప్రొటోకాల్ ఉల్లంఘన జరుగుతుండటంపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో సంబంధిత శాఖ మంత్రుల ఫొటోలు లేకపోవటం సరికాదన్నారు. వెలిగొండ, పోలవరం ఎల్ఎంసీ ప్రకటనల్లో మంత్రి రామానాయుడు ఫొటో లేకపోవటాన్ని ఆయన తప్పుబట్టారు. తప్పులు పునరావృతం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెలిగొండ ప్రారంభానికి జలవనరుల శాఖ, ఆర్థిక శాఖ సమన్వయంతో పని చేశాయన్నారు. రామానాయుడు సింప్లిసిటీ మెయింటైన్ చేస్తూ పని బాగా చేశారంటూ అభినందించారు. దుగరాజపట్నం వద్ద షిప్ బిల్డింగ్ యూనిట్ ఏర్పాటు కానుందని.. ఆంధ్ర పాప్ కార్న్, అరకు కాఫీ ప్రతి గ్రామానికి విస్తృతంగా వెళ్లాలని సూచించారఏపీలో ఎల్‌నినో పరిస్థితులను వివరిస్తూ ఈరోజే కేంద్రానికి లేఖ రాయనున్నట్లు సీఎం తెలిపారు. ప్రతినెలా క్షేత్రస్థాయి పరిస్థితులు కేంద్రానికి నివేదిద్దామన్నారు. అత్యధికంగా అన్నమయ్య జిల్లాలో 76 శాతం, ప్రకాశంలో 70 శాతం మేర లోటు వర్షపాతం ఉందన్నారు. గత 30ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా అతి తక్కువ వర్షపాతం ఈసారి నమోదైందని చెప్పారు. తాగునీరు అందించటం, పశుగ్రాసానికి లోటు లేకుండా చూడటం, సీడ్ బాల్స్ విషయంలో మంత్రులంతా కార్యోన్ముఖులై పని చేయాలని సూచించారు. తాగునీటికి ఎంతైనా ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అవకాశం ఉన్న చోట నీటి స్టోరేజ్‌కు చర్యలు చేపట్టాలని తెలిపారుగ్రౌండ్ వాటర్‌ను అంచనా వేస్తూ అవసరం అనుకుంటే అదనంగా వివరాలు2లో..

# గంజాయి రాణి ఆస్తులపై ఈడీ పంజా!

శేరిలింగంపల్లి.: నగరంలో గంజాయి దందాకుకీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నీతూ బాయి ఆస్తులపె ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం ఉదయం నుంచి సోదాలు జరుగుతుంది. సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్‌లోఈగల్ టీం నమోదు చేసిన కేసుల ఆధారంగా పీఎంఎల్‌ఏ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసుకుని, అక్రమ ఆదాయం జాడ వెతుకుతోంది. నీతూ బాయి ప్రస్తుతం పరారీలో ఉందిఆమెకు సంబంధించిన ఇళ్లు, కుటుంబ సభ్యులు, అనుచరుల స్థావరాల్లో ఈడీ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి. గంజాయి విక్రయాల ద్వారా వచ్చిన సొమ్ము ఎలా తిప్పారు, బ్యాంకు లావాదేవీలు ఎలా జరిగాయి, ఆస్తులు ఎలా కూర్చుకున్నారు అనే అంశాలపై దర్యాప్తు కేంద్రీకృతమైంది. నషా ముక్త్ భారత్‌కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల కేసుల్లో ఆర్థిక జాడలను వెలికితీస్తున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోనూ ఈడీ చర్యలు ముమ్మరం అయ్యాయని అధికార వర్గాలు చెబుతున్నాయిఐటీ కారిడార్‌లో గంజాయి రాకెటఈగల్ రికార్డుల ప్రకారం నానక్‌రాంగూడలో థాబస్తీలోని నివాసం నుంచే కుటుంబ సహాయంతో రిటైల్ గంజాయి విక్రయాలు సాగినట్లు ఆరోపణ. ఐటీ ఉద్యోగులను(ఆ వఎజూశ్రీశీఎవవం) లక్ష్యంగా చేసుకుని దందా నడిచినట్లు పోలీసులు పేర్కొన్నారు. జూన్ నెలలో ఈగల్ టీం ఇంటి దగ్గర నిఘా పెట్టినప్పుడు కొనుగోలుదారులుగా అనుమానిస్తున్న పలువురిని నిర్బంధించినా, నీతూ బాయి తప్పించుకున్నట్లు నమోదైంది.ఆమెపై గతంలోనూ పలు ఎన్‌డీపీఎస్ కేసులు(చీణూూ ఝంవం), ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డర్లు ఉన్నాయి. గతంలో నగదు, బ్యాంకు ఖాతాలు, స్థిరాస్తులు స్వాధీనం చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయిఅయినా దందా పూర్తిగా ఆగలేదని అధికారులు ఆరోపిస్తున్నారు.పోలీసు కేసులు నేరం నిర్ధారణకు సంబంధించినవి అయితే, ఈడీ దృష్టి డబ్బు మీదే. అక్రమ సొమ్మును హవాలా ద్వారా తరలించారా, ఇళ్లు–ఖాతాల్లో దాచారా, కుటుంబం పేరిట ఆస్తులు కూర్చుకున్నారా అనేవి ప్రధాన ప్రశ్నలు. సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలు, డిజిటల్ రికార్డుల ఆధారంగా తదుపరి చర్యలు నిర్ణయిస్తారని తెలుస్తోంది. నీతూ బాయిని పట్టుకోవడంతో పాటు, ఆర్థిక వలయాన్ని ఛేదించడమే ప్రస్తుత లక్ష్యమని దర్యాప్తు వర్గాలు సూచిస్తున్నాయి.

# 4 రాష్ట్రాల్లో ఈడీ సోదాలు

చెన్నై: దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మనీలాండరింగ్‌కు సంబంధించిన కేసులో తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌సంయుక్తంగా సోదాలు నిర్వహించింది. 'మనీ లాండరింగ్ నిరోధక చట్టం' కింద చేపట్టిన చర్యల్లో భాగంగా, తమిళనాడులోని చెన్నై, రామనాథపురం, అలాగే కేరళలోని కొచ్చి, కన్నూర్, మలప్పురం, త్రిసూర్ ప్రాంతాల్లోని మొత్తం 30కి పైగా ప్రాంగణాల్లో తనిఖీలు నిర్వహించినట్లు ఈడీ అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించిన సుమారు ఎనిమిది పోలీసు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈ ఈడీ చర్య చేపట్టిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ 'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా ఈ చర్య జరిగింది.

# కొత్త పింఛన్లకు గ్రీన్ సిగ్నల్.

మొదటి పేజీ తరువాయి

కొన్ని సమస్యలు ఒకరిద్దరు అధికారుల పనితీరుతోనే ఉత్పన్నమయ్యాయని అభిప్రాయపడ్డారు. వైద్య రంగంలో చిన్న పొరపాటు జరిగినా సోషల్ మీడియాలో.. ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ జరుగుతోందని, ఇలాంటి అంశాలపై కూడా మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. (సెప్టెంబరు 9న) అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి, అన్యాయంగా నిర్బంధించి మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని లోకేశ్ సూచించారు. నాటి దుశ్చర్య నుంచి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తీరును ప్రజలకు గుర్తు చేసేలా కార్యక్రమం ఉండాలన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున.. ముందస్తు ప్రణాళికలు, పాదుపు చర్యలతో సమస్యను అధిగమిద్దామని లోకేశ్ సూచించారు.

# పెద్ద కాకికే దిక్కులేదు..



మొదటి పేజీ తరువాయి

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పదేళ్ల అధికారంలో ఉండి తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన వాళ్లు, ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిన వాళ్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదం అని ప్రజల సమస్యలను పట్టించుకోని వారు, ఇప్పుడు నీతులు చెప్పడం ప్రజలు గమనిస్తున్నారు. అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుంటే ఓర్వలేక అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలి. గతంలో సాగు నీటి విషయంలో పాలేరు ప్రజలను మోసం చేసి.. వేరే జిల్లాలకు నీళ్లు తరలించింది ఎవరని బీఆర్ఎస్(ద్విమ్మతీక్ ఘంఖ్రతీఖు ఘుఎతీష్రబ ) ను ప్రశ్నించారు.. అసలు కాకి కె దిక్కు లేక ఫామ్‌హౌస్‌లో పడుకుంటే పిల్ల కాకులు వచ్చి ఏదో అరుస్తున్నాయని... మీరెన్ని కుప్పిగంతులు వేసిన మళ్లీ పాలేరులో ఎగిరేది మూడు రంగులు జెండా నే అని ధీమా వ్యక్తం చేశారు.

# కొత్త పీసీ కొనాల్సిన పనిలేదు.. రూ.1,000కే 16జీబీ ర్యామ్, 1టీబీ స్టోరేజ్

స్టాండర్డ్ ప్లాన్ ధర రూ.1,000
అల్ట్రా ప్లాన్ రెండు నెలలకు రూ.1,200

పాత కంప్యూటర్ నెమ్మదిగా పనిచేస్తోందా? కొత్త సాఫ్ట్‌వేర్ వాడాలంటే మీ పీసీ సరిపోవడం లేదా? అయితే కొత్త కంప్యూటర్ కొనాల్సిన అవసరం లేకుండా క్లౌడ్ ద్వారా మెరుగైన కంప్యూటింగ్ సదుపాయాలు పొందేలా రిలయన్స్ జియో జియోపీసీని విస్తరించింది. ఇప్పటివరకు జియోహోమ్ బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉన్న ఈ సేవను ఇప్పుడు ప్రత్యేక సబ్‌స్క్రిప్షన్‌గా తీసుకొచ్చింది. ఏ టెలికాం లేదా బ్రాడ్‌బ్యాండ్ సంస్థ ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్నా జియోపీసీను ఉపయోగించుకోవచ్చుజియోపీసీ ద్వారా ఇప్పటికే ఉన్న కంప్యూటర్‌లోనే గరిష్ఠంగా 16జీబీ ర్యామ్, 1టీబీ క్లౌడ్ స్టోరేజ్ పొందొచ్చు. ముఖ్యంగా మూడు, నాలుగేళ్ల క్రితం కొనుగోలు చేసిన పాత పీసీలు నెమ్మదించినా, స్టోరేజ్ తక్కువైనా ఈ సేవ ఉపయోగపడుతుందని జియో చెబుతోంది. ఎనిమిదేళ్ల నాటి కంప్యూటర్‌లోనూ క్లౌడ్ ద్వారా ఏఐ ఆధారిత అప్లికేషన్లు ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపిందిజియోపీసీలో ప్రస్తుతం రెండు ప్లాన్లు ఉన్నాయి. స్టాండర్డ్ ప్లాన్‌లో 8జీబీ ర్యామ్, 500జీబీ స్టోరేజ్ లభిస్తాయి. రెండు నెలలకు రూ.1,000, ఐదు నెలలకు రూ.2,000 చెల్లించాలి. 10o2 నెలల ప్లాన్ ధర రూ.4,000గా ఉందిజియోపీసీ అల్ట్రా ప్లాన్‌లో 16జీబీ ర్యామ్, 1టీబీ స్టోరేజ్ లభిస్తాయి. రెండు నెలలకు రూ.1,200, ఐదు నెలలకు రూ.2,500, 10o2 నెలలకు రూ.5,000 చెల్లించాలిక్లౌడ్ ఆధారంగా పనిచేసే సేవ కావడంతో స్థిరమైన ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం. బ్రాడ్‌బ్యాండ్‌తో పాటు 4జీ, 5జీ కనెక్షన్లపైనా జియోపీసీ పనిచేస్తుందని జియో తెలిపింది. కొత్త హార్డ్‌వేర్ కొనాల్సిన అవసరం లేకుండా ఐదు నిమిషాల్లోపు సెటప్ చేసుకోవచ్చని పేర్కొంది. డేటాను మరో కంప్యూటర్‌కు మార్చాల్సిన అవసరం కూడా ఉండదు.జియో తొలిసారిగా 2025 జూలైలో జియోఫైబర్, జియో ఎయిర్‌ఫైబర్ వినియోగదారుల కోసం జియోపీసీని తీసుకొచ్చింది. అప్పట్లో జియో సెటాప్ బాక్స్, కీబోర్డ్, మౌస్ ద్వారా క్లౌడ్ ఆధారిత ఖఎబత్‌బ పీసీని ఉపయోగించుకునే అవకాశం ఉండేది. 8జీబీ ర్యామ్, 100జీబీ క్లౌడ్ స్టోరేజ్‌తో పాటు కొన్ని ఏఐ టూల్స్ కూడా అందించేవారు. తాజా మార్పులతో జియోపీసీకి జియో బ్రాడ్‌బ్యాండ్, సెటాప్ బాక్స్ అవసరం లేకుండా పోయింది.

# కొండా సురేఖ బర్తరఫ్

మొదటి పేజీ తరువాయి

మారిన మంత్రి కొండా సురేఖవ్య వహారంపై ఉత్కంఠ కొనసాగుతోంది. మంత్రి పదవి నుంచి సురేఖను తప్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానంనిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మంత్రి పదవికి రాజీనామా చేయాలని సురేఖను కోరినట్లు సమాచారం. కొండా సురేఖ రాజీనామా చేయకపోతే బర్తరఫ్ చేసేందుకు రంగం సిద్ధమైనట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఢిల్లీ నుంచి రాగానే గవర్నర్ కు సమాచారం ఇచ్చే అవకాశముందని, అయితే రేవంత్ హైదరాబాద్ కు వచ్చే లూపే రాజీనామాకి చాన్స్ ఉన్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. కాంగ్రెస్‌ను వీడేది లేదు, ఎమ్మెల్యేగా ఉంటా..!తెలంగాణ రాష్ట్ర రాజకీయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన పరిణామాలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ తన వైఖరిని స్పష్టం చేశారు. తాను కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని, శాసనసభ్యురాలిగా పార్టీలోనే కొనసాగుతానని ఆమె మీడియా సమావేశంలో వెల్లడించారుఇటీవల మంత్రివర్గంలో జరిగిన మార్పుల నేపథ్యంలో తనను పదవి నుంచి తప్పించడంపై ఆమె బహిరంగంగానే మాట్లాడారు. మంత్రి పదవి కోల్పోవడం వల్ల తనకు ఎటువంటి బాధ లేదని, కానీ ఎలాంటి ముందస్తు సమాచారం లేదా స్పష్టమైన కారణం చెప్పకుండా నిర్ణయం తీసుకోవడం ఆవేదన కలిగించిందని పేర్కొన్నారుప్రభుత్వ తీరుపై ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోందని కొండా సురేఖ వ్యాఖ్యానించడం ప్రాధాన్యత సంతరించుకుంది. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రభుత్వం వెంటనే పారదర్శకమైన సర్వేలు చేయించాలని ఆమె సూచించారుప్రస్తుత పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు పూర్తిస్థాయిలో సంతోషంగా లేరని ఆమె ఆరోపించారు. ప్రభుత్వంలోను, పార్టీలోనూ ఎదురవుతున్న ఇబ్బందులపై మిగతా ప్రజాప్రతినిధులు కూడా నోరు విప్పాలని, ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాల్సిన అవసరం ఉందంటూ పరోక్షంగా పిలుపునిచ్చారుకాంగ్రెస్ ప్రభుత్వంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు రకరకాల ఊహాగానాలకు దారితీశాయి. ముఖ్యంగా కొండా సురేఖ లాంటి సీనియర్ నేతకు కేబినెట్ నుంచి స్థానం తప్పించడం వెనుక పార్టీ అంతర్గత సమీకరణాలు కారణమనే ప్రచారం సాగుతోంది.సురేఖ చేసిన ఈ సంచలన వ్యాఖ్యలు కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర అలజడి సృష్టించాయి. బీసీ సామాజికవర్గానికి చెందిన సీనియర్ నాయకురాలిగా సుదీర్ఘ అనుభవం ఉన్న ఆమె, పార్టీ అంతర్గత వేదికలపై కాకుండా విలేకరుల సమావేశంలో బహిరంగంగా వ్యాఖ్యానించడం రాజకీయంగా వేడి పుట్టించింది.విపక్షాలు ఈ పరిణామాలను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ప్రభుత్వంపై పాలనాపరమైన ఒత్తిడి పెంచేందుకు కొండా సురేఖ వ్యాఖ్యలను ప్రతిపక్షాలు ఆయుధంగా మార్చుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధిష్ఠానం ఈ అసంతృప్తి జ్వాలలను ఎలా చల్లార్చుతుందో చూడాలి. సురేఖ లేవనెత్తిన అంశాలపై పార్టీ అంతర్గతంగా ఏ విధమైన చర్యలు తీసుకుంటుంది, ఆమెకు మరేదైనా కీలక బాధ్యతలు అప్పగిస్తారా అనేది వేచి చూడాల్సి ఉంది.

# 2027 వరకు ఎల్‌నినో ముప్పేనా భారత్‌పై తీవ్ర ప్రభావం!

మొదటి పేజీ తరువాయి

ప్రభావం 2027 ఫిబ్రవరి వరకు కొనసాగేందుకు 100 శాతం అవకాశం ఉందని తాజా అంచనాలో వెల్లడించిందిసెప్టెంబర్ 3న విడుదల చేసిన తాజా నివేదికలో డబ్ల్యూఎంఓ ఇంతటి అధిక స్థాయి విశ్వాసంతో ఎల్‌నినో కొనసాగింపుపై అంచనా వేయడం ఇదే తొలిసారి. పసిఫిక్ సముద్ర ఉపరితలంతో పాటు లోతైన జలాల్లోనూ అసాధారణంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవి ఎల్‌నినో మరింత బలపడేందుకు అనుకూల పరిస్థితులను సృష్టిస్తున్నాయి.పసిఫిక్‌లో అసాధారణ వేడిఎల్‌నినో అనేది మధ్య, తూర్పు ఉష్ణమండల పసిఫిక్ ప్రాంతంలో సముద్ర జలాలు సాధారణం కంటే ఎక్కువగా వేడెక్కే సహజ వాతావరణ ప్రక్రియ. దీని ప్రభావం పసిఫిక్ ప్రాంతానికే పరిమితం కాదు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో వర్షపాతం, ఉష్ణోగ్రతల తీరును మార్చగలదు.ఎల్‌నినోను పర్యవేక్షించే కీలక ప్రాంతమైన నినో 3.4లో మే నుంచి జూలై 2026 వరకు సముద్ర ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1.5 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉన్నాయి. జూలైలో ఈ తేడా 2 డిగ్రీలకు చేరింది. జూలై చివరి నుంచి ఆగస్టు మధ్య వరకు వారపు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2.2 నుంచి 2.6 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదయ్యాయి.సముద్రం అడుగుభాగంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. జూలై, ఆగస్టు ప్రారంభంలో కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే 8 డిగ్రీల సెల్సియస్ వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో 2026 చివరి నాటికి ఎల్‌నినో చాలా బలమైన స్థాయికి చేరుకోవచ్చని డబ్ల్యూఎంఓ అంచనా వేస్తోంది.భారత్‌పై ఎలాంటి ప్రభావం?ఎల్‌నినో ప్రభావం అన్ని దేశాల్లో ఒకేలా ఉండదు. అయితే భారత్‌కు ఇది కీలకమైన వాతావరణ సంకేతం. సాధారణంగా ఎల్‌నినో బలపడిన సంవత్సరాల్లో నైరుతి రుతుపవనాలు బలహీనపడే అవకాశం ఉంటుంది. ఫలితంగా వర్షపాతం తగ్గే పరిస్థితులు ఏర్పడొచ్చుభారత్‌లో 2026 నైరుతి రుతుపవనాలపై భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ఇప్పటికే ఆందోళనకర అంచనా ఇచ్చింది. మేలో విడుదల చేసిన అంచనాలో సీజన్ మొత్తం వర్షపాతం దీర్ఘకాల సగటులో 90 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం 60 శాతంగా అంచనా వేసింది. ఈ అంచనాలకు అనుగుణంగానే ఆగస్టు ముగిసే నాటికి దేశంలో వర్షపాతం 16 శాతం లోటుగా నమోదైంది.వేడి, కరవు.. కొన్ని చోట్ల భారీ వర్షాలుఎల్‌నినో బలపడటంతో ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో తీవ్రమైన వేడి, కరవు, వరదల ముప్పు పెరగొచ్చని డబ్ల్యూఎంఓ హెచ్చరించింది. సెప్టెంబర్–నవంబర్ మధ్య దాదాపు అన్ని భూభాగాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అయితే వర్షపాతం మాత్రం ప్రాంతాన్ని బట్టి మారుతుందని తెలిపింది.భారత్‌పై ఎల్‌నినో ప్రభావాన్ని ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐఓడీ) కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఈ సమయంలో పాజిటివ్ ఐఓడీ ఏర్పడే అవకాశం ఉందని అంచనా. దీంతో ఎల్‌నినో వల్ల భారత్‌లో సాధారణంగా కనిపించే ప్రభావాల్లో కొంత మార్పు రావొచ్చని నిపుణులు చెబుతున్నారువ్యవసాయం నుంచి నీటి వనరుల వరకు.ఎల్‌నినో 2027 ప్రారంభం వరకు కొనసాగితే దాని ప్రభావం ఒక్క సీజన్‌కే పరిమితం కాకపోవచ్చు. వ్యవసాయం, ఆరోగ్యం, విద్యుత్, నీటి వనరుల వంటి వాతావరణంపై ఆధారపడే రంగాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉండటందుకే ప్రభుత్వాలు, వాతావరణ సంస్థలు ముందస్తు హెచ్చరికలు, విపత్తు సన్నద్ధత చర్యలను మరింత బలోపేతం చేయాలని డబ్ల్యూఎంఓ సూచిస్తోందిఎల్‌నినో సహజమైన వాతావరణ చక్రంలో భాగమే. అయితే ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరుగుతున్న సమయంలో ఇది మరింత ఒత్తిడిని పెంచే అవకాశం ఉందని డబ్ల్యూఎంఓ హెచ్చరిక స్పష్టం చేస్తోందిదృయానికి ఆమె కట్టుబడి ఉండాలని సూచన

# డాలర్‌పై రూపాయి దెబ్బ..

డాలర్‌పై రూపాయి పంజాఅంతర్జాతీయ మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ నేడు భారీగా బలపడింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైన వెంటనే రూపాయి ఏకంగా 47 పైసలు లాభపడి 94.26 వద్ద నిలిచింది. నిన్న మార్కెట్ ముగిసే సమయానికి రూపాయి విలువ 94.97గా ఉన్న సంగతి తెలిసిందేరిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) చేపట్టిన ప్రత్యేక పథకాల ద్వారా దేశంలోకి భారీగా విదేశీ నిధులు తరలిరావడమే రూపాయి బలోపేతానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. విదేశీ కరెన్సీ సమీకరణ పథకాల ద్వారా భారత్ ఏకంగా 136.38 బిలియన్ డాలర్లను ఆకర్షించినట్లు ఆర్‌బీఐ నివేదించింది. మార్కెట్ వర్గాలు సుమారు 100 బిలియన్ డాలర్లు వస్తాయని అంచనా వేయగా, అంతకుమించి నిధులు రావడం రూపాయికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ నిధుల్లో ఎక్కువ భాగం ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ (ఎఫ్‌సీఎన్ఆర్) డిపాజిట్ల రూపంలో రాగా, ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్స్ ద్వారా 3.89 బిలియన్ డాలర్లు, ఓవర్సీస్ ఫారిన్ కరెన్సీ బారోయింగ్స్ ద్వారా 5.26 బిలియన్ డాలర్లు సమకూరాయిఇదే సమయంలో ఇతర ఆసియా కరెన్సీలు కూడా పుంజుకోవడం, యూఎస్ డాలర్ ఇండెక్స్ 99.50 స్థాయికి దిగువకు పడిపోవడం వంటి అంశాలు కూడా రూపాయికి కలిసొచ్చాయి. జపాన్ యెన్ బలపడటం డాలర్‌పై ఒత్తిడి పెంచింది. ఈ నెలలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల వరకు పెంచవచ్చన్న అంచనాల నేపథ్యంలో, రాబోయే అమెరికా ఆర్థిక డేటా, ఫెడ్ అధికారుల ప్రకటనలపై మార్కెట్ వర్గాలు దృష్టి సారించాయి.అంచనాలకు మించి వచ్చిన విదేశీ నిధులు, ఆర్‌బీఐ మద్దతు, సానుకూల అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో సమీప భవిష్యత్తులో రూపాయి స్థిరంగా కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఎయిర్ ఇండియాలో రూ.10,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనున్న టాటా




ముంబై: ఎయిర్ ఇండియాలో రూ.10,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టేందుకు టాటా సన్స్ సిద్ధంగా ఉంది. ఈ పెట్టుబడికి కంపెనీ బోర్డు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. టాటా సన్స్ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖరన్ నేతృత్వంలో జూన్‌లో జరిగిన బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. సమావేశానికి టాటా ట్రస్ట్ ఛైర్మన్ నోయల్ టాటా, వైస్ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్ కూడా హాజరయ్యారు. ఎయిర్ ఇండియాలో టాటా సన్స్ మూలధన పెట్టుబడులు నిలిపివేసే ఏడాదికి పైగా అవుతోంది. 2025--26 ఆర్థిక సంవత్సరంలో విమానయాన సంస్థ నష్టాలు రెండింతలకు పైగా పెరిగి రూ.22,238 కోట్లకు చేరింది. దీంతో సంస్థ ఆర్థిక పరిస్థితిపై ఒత్తిడి పెరిగింది. టాటా సన్స్ 2025--26 వార్షిక నివేదిక ప్రకారం, ఎయిర్ ఇండియాలో పెట్టుబడుల విలువ రూ.22,618 కోట్ల వద్దనే ఉందిఈక్విటీ ద్వారా నిధుల సమీకరణ నిలిపివేసిన ఎయిర్ ఇండియా రుణాలు, ఇతర ఆర్థిక వనరులపై ఆధారపడుతోంది. సంస్థ 11 మంది రుణదాతల నుంచి సుమారు రూ.40,000 కోట్ల అప్పులు తీసుకుంది. ఇందులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అత్యధికంగా రూ.18,500 కోట్ల రుణ బాధ్యత ఉండగా, బ్యాంక్ ఆఫ్ బరోడాకు రూ.5,938 కోట్ల మేర బకాయిలు ఉన్నట్లు తెలుస్తోందిప్రస్తుతం ఎయిర్ ఇండియాలో టాటా సన్స్‌కు 73.8 శాతం వాటా ఉంది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ 24.7 శాతం, ఎస్‌బీఐ క్యాప్ ట్రస్ట్ కంపెనీ ద్వారా ఉద్యోగులు సుమారు 1.5 శాతం వాటాను కలిగి ఉన్నారు. కొత్త పెట్టుబడి తర్వాత టాటా సన్స్ వాటా తగ్గకుండా ఉండాలంటే, సింగపూర్ ఎయిర్‌లైన్స్ తన వాటాను కొనసాగించేందుకు సుమారు రూ.3,350 కోట్లు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 11న జరగున్న టాటా ట్రస్ట్ సమావేశం అనంతరం, ఎన్ఆర్‌టీటీ మినహా టాటా సన్స్ బోర్డు సెప్టెంబర్ 17న సమావేశం కానుంది. ఈ సమావేశాల్లో ఎయిర్ ఇండియాలో ప్రతిపాదిత పెట్టుబడిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ప్రపంచ దేశాలకు అమెరికా షాక్.



మొదటి పేజీ తరువాయి

ఈ పరిణామం చోటుచేసుకుంది. టెహ్రాన్‌తో వ్యాపారం కొనసాగించే దేశాలు, కంపెనీలు ద్వితీయ ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. ఆగస్టు 24న అమెరికా ఆర్థిక కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ఇరాన్‌కు మిగిలి ఉన్న ఆర్థిక జీవనాధారాలను అడ్డుకోవడానికి "ఆర్థిక డి-డే"గా అభివర్ణిస్తూ, "ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్" అని పిలిచే దానిని ప్రారంభించారు

## ప్రకటనల్లో మంత్రులఫొటోలు ఉండాల్సిందే

మొదటి పేజీ తరువాయి

బోరు వేసేందుకు అనుమతినిద్దామని ముఖ్యమంత్రి అన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఒక్క ఎకరా కూడా ఎండటానికి వీల్లేదన్నారు. తాగు నీటిని రవాణా చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో జీఎస్‌డీపీ తగ్గకుండా చర్యలు తీసుకోవాలని.. ప్రతి మంత్రివర్గంలో ఎల్‌నినో ప్రభావంపై సమీక్షిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## బార్ కౌన్సిల్‌పై సుప్రీంకోర్టు సీరియస్..

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రాల బార్ కౌన్సిళ్లకు సర్క్యులర్ జారీ చేశారు. ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు రావడంతో మనన్ కుమార్ మిశ్రా ఆ ఉత్తర్వులను ఉపసంహరించుకున్నారు. అయినప్పటికీ, ఈ అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా బీసీఐ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టిన ధర్మాసనం, విద్యార్థులపై చర్యలు తీసుకునే అధికారం బీసీఐకి లేదని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో నల్సార్ విద్యార్థులకు పెద్ద ఉపశమనం లభించింది.

# హిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

## పెద్దాపురం సీఐ వైఆర్కే శ్రీనివాస్






ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దాపురం సీఐ వైఆర్కే శ్రీనివాస్ హెచ్చరించారు.గురువారం రోడ్లపై మద్యం తాగుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరచగా సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ న్యాయమూర్తి జె.సత్యనారాయణ ఒక్కొక్కరికి రూ.700 జరిమానా విధించారని సీఐ తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాలతో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేశామని మద్యం సేవించి వాహనాలు నడిపినా,బహిరంగ ప్రదేశం లో మద్యం సేవించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ వై.ఆర్.కె.శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఆడంబరాలకు ఆమడదూరం....అట్టహాసాలకు తావే లేదు

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

.మంచికి మారుపేరు నీతి నిజాయితీలతో నిబద్ధత కలిగిన నేత యనమల రాజేష్ జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి.అభిమానులకోలాహలంకు దూరంగా పదిమందికి ఉపయోగపడే
సేవా కార్యక్రమాలతో యనమల రాజేష్ జన్మదిన వేడుకలు జరిగాయి.పలు గ్రామాల్లో టీడీపీ నేతలు హడావుడి చేయకుండా అభిమాన నేత యనమల రాజేష్ జన్మదిన వేడుకలను ప్రజాహిత కార్యక్రమాలతో జరిపారు.తొలుత యనమల రాజేష్ అన్నవరం సత్యదేవుని దర్శించుకున్న యనమల రాజేష్
వేద ఆశీర్వాదం తీసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం బెండపూడిలోని విభిన్న ప్రతిభావంతులతో కాసేపు గడిపిన యనమల రాజేష్ సొంత నిధులతో భోజన ఏర్పాట్లు చేశారు.తుని ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ లో సీనియర్ నేత యనమల రాజేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎస్ అన్నవరం



గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు బోడాల జమీలు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వైద్యులతో కలిసి యనమల రాజేష్ ప్రారంభించారు .రక్తదానం చేసిన దాతలను యనమల రాజేష్ శాలువాతో సత్కరించి సర్టిఫికేట్లు ప్రధానం చేసారు
యువసారధి జన్మదినాన్ని పురస్కరించుకుని వసంత ఫౌండేషన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

# క్లాప్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## శ్రీ విజయ లక్ష్మి హాస్పటల్ అధినేత డా. విజయ లక్ష్మి






పాల్గొన్న టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

గురువారం కట్టమూరులో క్లాప్స్ పెద్దాపురం వారి ఆధ్వర్యంలో, కూటమి నేతల నిర్వహించు ఉచిత వైద్య శిబిరం ను తెలుగు దేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.శ్రీ విజయలక్ష్మి హాస్పిటల్ పెద్దాపురం నుండి డా.విజయలక్ష్మి మరియు సిబ్బంది ,ఉచిత వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందచేశారు. అనంతరం పిఠాపురం సి.ఎమ్.సి హాస్పిటల్ నుండి డా. ప్రకాష్ మరియు సిబ్బంది పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించి,16 మంది కంటి ఆపరేషన్ ద్వారా, కళ్ల చోడులు 21 మంది కి అందుచేశారు.ఈ కార్యక్రమంలో క్లాప్స్ వ్యవస్థాపకులు పురుషోత్తం దాస్ లంక, కన్వీనర్ సి బి.ఐ. సుకుమార్,టిడిపి క్లస్టర్ ఇన్ ఛార్జ్ ఎలిశెట్టి నాని, సీనియర్ నాయకులు సానిపిన రామకృష్ణ, మండల మహిళ అధ్యక్షురాలు నంది ఉమా మహేశ్వరీ, గ్రామ ప్రెసిడెంట్ దౌలూరి రాజేష్, ఎస్.సి సెల్ సెక్రటరీ ఉప్పుటి బాలరాజు, తుమ్మల పల్లి దుర్గా రావు, సుందరపల్లి శివనాగరాజు,జనసేన నాయకులు అడపా,శివ దుర్గ, రామకృష్ణ,నాగేంద్ర, వెంకన్న, క్లాప్స్ నాయకులు జ్ఞానానందం, డి.ఎస్. పి. రావు,సుకుమార్ సహాయం, వై ఆర్.మన్నా, కె. విజయకుమార్, ఇమ్మానుయేల్ సహాయం పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో లో 282 మంది పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్,హెల్మెట్

వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు
ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన ఎస్సై రాజా

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

ద్విచక్ర వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని సామర్లకోట ఎస్సై రాజా హెచ్చరించారు.
కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలమేరకు, పెద్దాపురం డీఎస్పీ ఎబిజి తిలక్ మరియు సామర్లకోట సి.ఐ కృష్ణ భగవాన్ సూచనలు మేరకు గురువారం సాయంత్రం సామర్లకోట సిబిఎం సెంటర్ వద్ద ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలను ఆకస్మిక తనికి నిర్వహించారు. సరైన నంబర్ ప్లేట్ లేని వాహనదారులకు జరిమానాలు నిధించడంతోపాటు, వారికి ట్రాఫిక్ నియమాలపై



అవగాహన కల్పించారు. రోడ్డుపై తిరిగే ప్రతి వాహనానికి తప్పనిసరిగా అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఎస్. ఐ రాజా సూచించారు.

# సరిహద్దు గోడ వివాదం.. వ్యక్తి మృతి కేసులో తల్లీకొడుకుల అరెస్టు..

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026



గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో సరిహద్దు గోడ వివాదం నేపథ్యంలో వ్యక్తిపై దాడి చేసి మృతి చెందడానికి కారణమైన కేసులో తల్లీకొడుకులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేటకు చెందిన ఉలవకాయల సత్తిబాబుతో అదే గ్రామానికి చెందిన దూళిపూడి యేసమ్మ, ఆమె కుమారుడు మహేష్‌కు సరిహద్దు గోడ విషయమై వివాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో మహేష్ సత్తిబాబుపై దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలైన ఆయన కుప్పకూలి మృతి చెందినట్లు తెలిపారు. ఘటన అనంతరం తల్లీకొడుకులు పరారయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పిఠాపురం రూరల్ సీఐ జి. శ్రీనివాస్, నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం మహేష్, యేసమ్మ గొల్లప్రోలు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సమక్షంలో లొంగిపోయారు. అనంతరం వారిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# శ్రీకృష్ణ జన్మ రహస్యం...చెరసాల చీకట్లలో దివ్య జననం నుండి గోకుల లీలలు వరకు

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

మధురనుఉగ్రసేనమహారాజు
పరిపాలిస్తుండేవాడు.అయితే,ఆయనకుమారుడైన కంసుడుఅత్యంత్యాశతో తండ్రిని పదవీచ్యుతుణ్ణి చేసి, తానే రాజుగా మారుతాడు. కాలక్రమేణా కంసుడు తన చెల్లెలైన దేవకిని యాదవ రాజైన వసుదేవునికిచ్చి వైభవంగా వివాహం చేస్తాడు.
పెళ్లి తరువాత చెల్లెలిని అత్తవారింటికి రథంపై సాగనంపుతున్న సమయంలో ఆకాశం నుండి ఒక భయంకరమైన అశరీరవాణి (ఆకాశవాణి) పలకరిస్తుంది:
“ఓ కంసా! నువ్వు ఎంతో ప్రేమగా సాగనంపుతున్న నీ చెల్లెలి గర్భాన జన్మించే ఎనిమిదవ సంతానం (అష్టమ గర్భం) చేతిలో నువ్వు హతుడవు కావడం ఖాయం!”ఈ మాట వినగానే కంసుడు ఉగ్రుడైపోతాడు. వెంటనే కత్తి దూసి దేవకి తల నరకడానికి సిద్ధపడతాడు. అప్పుడు వసుదేవుడు కంసుని కాళ్లు పట్టుకుని, “దేవకిని చంపవద్దు. మాకు పుట్టే ప్రతి బిడ్డను పుట్టినట్టే నీకు అప్పగిస్తాము” అని ప్రాధేయపడి ఒక ఒప్పందం కుదుర్చుకుంటాడు. అయినప్పటికీ భయంతో వణికిపోయిన కంసుడు, దేవకీ వసుదేవులను తన చెరసాలలో బంధించి, కఠినమైన కాపలా ఏర్పాటు చేస్తాడు.
కాలం గడుస్తుంది. దేవకి గర్భం దాల్చిన ప్రతీసారి కంసుడు శిశువులను నిర్దాక్షిణ్యంగా చంపేస్తూ ఉంటాడు. ఇలా ఆరుగురు పిల్లలను కోల్పోతారు. ఏడవ సంతానం సమయంలో దైవలీల వల్ల ఆ గర్భం రోహిణికి (గోకులం) మార్చబడుతుంది. ఆ విధంగా బలరాముడు జన్మిస్తాడు.
ఇక దేవకి ఎనిమిదవ సంతానంగా సాక్షాత్తు



శ్రీమన్నారాయణుడు జన్మించడానికి సమయం ఆసన్నమవుతుంది. శ్రావణ మాసంలో, అష్టమి తిథి రోజున, రోహిణీ నక్షత్ర యుక్తమైన ఆ అర్ధరాత్రి సమయంలో ఉరుములు, మెరుపులు, కుండపోత వర్షంతో ప్రకృతి భీకరంగా మారుతుంది. ఆ సమయంలో చెరసాలలోని దివ్యకాంతితో ప్రకాశిస్తూ అష్టమ సంతానంగా కృష్ణుడు ఉద్భవిస్తాడు.
భగవానుని జననంతో చెరసాలలో అద్భుతాలు జరుగుతాయి:
వసుదేవుని చేతికి ఉన్న సంకెళ్లు వాటంతట అవే తెగిపోతాయి.
మధుర చెరసాల భారీ ఇనుప తలుపులు దానంతట అవే తెరుచుకుంటాయి.
కాపలా ఉన్న భటులందరూ గాఢ నిద్రలోకి జారిపోతారు.
భగవత్ ప్రేరణతో వసుదేవుడు ఆ చిన్నికృష్ణుని ఒక గంపలో (మూటలో) పెట్టుకుని చెరసాల దాటి బయటకి వస్తాడు. కురిసే వర్షం నుండి కృష్ణుడిని కాపాడుతూ ఆదిశేషుడు తన పడగతో గొడుగులా అడ్డుగా నిలుస్తాడు.
వసుదేవుడు ఉధృతంగా ప్రవహిస్తున్న యమునా నది వద్దకు చేరుకోగానే, ఉప్పొంగుతున్న నది కృష్ణుని చరణాలను తాకగానే దారి ఇస్తూ రెండుగా చీలిపోతుంది. అలా వసుదేవుడు సురక్షితంగా రేపల్లె (గోకులం) చేరుకుంటాడు. అక్కడ నందుని ఇంటిలో ఆ రాత్రే యశోదాదేవి ఒక ఆడపిల్లకు జన్మనిచ్చి అపస్మారక స్థితిలో ఉంటుంది. వసుదేవుడు తన కృష్ణుడిని యశోద పక్కన ఉంచి, ఆమె కన్న ఆడపిల్లను తీసుకుని తిరిగి మధుర చెరసాలకు చేరుకుంటాడు.

వసుదేవుడు తిరిగి రాగానే చెరసాల తలుపులు మళ్లీ మూసుకుంటాయి. పసిపాప ఏడుపు విని భటులు కంసునికి సమాచారం ఇస్తారు. కంసుడు వచ్చి ఆ పాపను నేలకేసి కొట్టబోతుండగా, ఆ శిశువు అతని చేతి నుంచి తప్పించుకుని ఆకాశంలోకి ఎగిరి దివ్య శక్తిగా మారుతుంది:
“ఓ మూర్ఖుడా కంసా! నన్ను చంపడం వల్ల నీ రాత మారదు. నిన్ను సంహరించేవాడు ఇప్పటికే గోకులంలో క్షేమంగా పెరుగుతున్నాడు” అని హెచ్చరించి యోగమాయ అంతర్ధానమవుతుంది.
అలా మధుర చెరసాల చీకట్లలో జన్మించిన కన్నయ్య, గోకులం చేరి యశోద ముద్దుల బిడ్డగా పెరుగుతూ లోక కంటకులైన రాక్షస సంహారానికి నాంది పలికాడు. ఈ పవిత్ర ఘట్టం జరిగే రోజే మనం ప్రతీ ఏటా అంగరంగ వైభవంగా శ్రీకృష్ణాష్టమి (గోకులాష్టమి) పండుగను జరుపుకుంటాము.

# సంచలన జిమ్ ట్రైనర్ హత్య కేసులో నలుగురు ముద్దాయిల అరెస్టు

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్, ఆదేశాల మేరకు, కాకినాడ అడిషనల్ ఎస్పీ మరియు కాకినాడ ఇంచార్జి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ పర్యవేక్షణలో, కాకినాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన జిమ్ ట్రైనర్ హత్య కేసును ఛేదించి నలుగురు ముద్దాయిలను పోలీసులు అరెస్టు చేశారు.
కేసు వివరాల్లోకి వెళితే, రామకృష్ణారావుపేటకు చెందిన జిమ్ ట్రైనర్ కొడమాటి సతీష్ రెడ్డి ఈ నెల 26వ తేదీ తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో కాకినాడ భానుగుడి సెంటర్‌లోని చార్మినార్ టీ సెంటర్ వద్ద హత్యకు గురయ్యాడు. మృతుడి స్నేహితుడైన బొందల సాయికిరణ్‌తో పాటు అతని స్నేహితులు ఇంటి సత్యనారాయణ, ప్రయాగ దుర్గాప్రసాద్, ఇంటి ఆదికృష్ణ కలిసి సతీష్ రెడ్డిపై దాడి చేశారు. అనంతరం ఆయనను ఫుట్‌పాత్ ర్యాంప్‌పై పడేసి కాళ్లతో తన్నడంతో పాటు, ముందుగా సిగ్నల్ లైట్ల వద్ద దాచిపెట్టిన చెక్కబద్దతో తల, ముఖం, శరీరంపై దాడి చేశారు. దాడి సమయంలో చెక్కబద్ద విరిగిపోవడంతో, దాని పదునైన ముక్కతో సాయికిరణ్ సతీష్ రెడ్డి గొంతులో పలుమార్లు పొడవడంతో ఆయన మృతి చెందినట్లు దర్యాప్తులో వెల్లడైంది.
టూ టౌన్ ఇన్స్పెక్టర్ మజ్జి అప్పలనాయుడు, ఎస్సైలు సువర్ణ కుమారి, ఎల్ భీష్మ కుమార్, పి. సత్తిబాబు, వారి స్టేషన్ సిబ్బంది, క్రైమ్ సిబ్బంది సహాయంతో దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేసి, సాంకేతిక మరియు ఇతర దర్యాప్తు పద్ధతుల ద్వారా నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.



ఈ ఘటనపై మృతుడి అన్న కొడమాటి యర్రయ్యరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాకినాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.నేరం అనంతరం నలుగురు ముద్దాయిలు పరారయ్యారు. దుర్గాప్రసాద్ తనకు చెందిన AP 05 DN 8800 నంబరు గల బుల్లెట్ మోటార్ సైకిల్‌ను కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ పార్కింగ్‌లో ఉంచి అక్కడి నుంచి పరారయ్యాడు. పరారీలో ఉన్న ముద్దాయిలను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు.
అరెస్ట్ అయిన ముద్దాయిల వివరాలు
1) బొందల సాయికిరణ్, ఏ సాయి,కాకినాడ
2) ఇంటి సత్యనారాయణ, కాకినాడ
3) ప్రయాగ దుర్గాప్రసాద్, కాకినాడ
4) ఇంటి ఆదికృష్ణ ,కాకినాడ
కాకినాడ టూ టౌన్ సీఐ అప్పలనాయుడుకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, రైల్వే స్టేషన్ పార్కింగ్ వద్ద పోలీసులు మాటువేసి ఉండగా, అక్కడ పార్కింగ్ చేసిన బుల్లెట్ మోటార్ సైకిల్‌ను తీసుకుని పరారయ్యేందుకు వచ్చిన నలుగురు ముద్దాయిలను 02-09-2026 తేదీన సాయంత్రం 4.30 గంటలకు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, AP 05 ఐఎన్ 8800 నంబరు గల బుల్లెట్ మోటార్ సైకిల్‌తో పాటు నేరం జరిగిన సమయంలో వారు ధరించిన దుస్తులను మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు.
పోలీసుల విచారణలో, ప్రధాన నిందితుడు బొందల సాయికిరణ్ ప్రేమ వ్యవహారానికి సంబంధించి సతీష్ రెడ్డితో విభేదాలు ఏర్పడినట్లు వెల్లడైంది. సాయికిరణ్ వేరే యువతితో ఉన్నట్లు ఫోటోలను మార్ఫింగ్ చేసి అతని ప్రియురాలికి సతీష్ రెడ్డి పంపడంతో వారి మధ్య విభేదాలు తలెత్తినట్లు విచారణలో తెలిసింది. అలాగే, సాయికిరణ్‌ను చంపేస్తానని సతీష్ రెడ్డి బెదిరించిన నేపథ్యంలో, అతను జీవించి ఉంటే తనకు ప్రాణహాని కలుగుతుందనే ఉద్దేశంతో సతీష్ రెడ్డిని హత్య చేసినట్లు ప్రధాన నిందితుడు విచారణలో తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు.
అరెస్టు చేసిన నలుగురు ముద్దాయిలను విచారణ అనంతరం న్యాయస్థానం ముందు హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.
ఈ కేసులో నిందితులను అరెస్టు చేయడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, అభినందించారు.

# గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న జెడ్పీ సీఈవో వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు..

## -సత్కరించిన జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు, జిల్లా పరిషత్తు కార్యాలయ సిబ్బంది..

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

విజయవాడలో సెప్టెంబర్ 01, 2026 న నిర్వహించినరెడ్‌క్రాస్ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్న జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణాధికారి వి.వి.వి.ఎస్. లక్ష్మణరావును గురువారం కాకినాడ జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయములో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరవ చైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాల రావు ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా చైర్మన్ వేణుగోపాల రావు మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ సంస్థ సభ్యత్వ నమోదు ప్రక్రియలో విశేష సహకారం అందించి, జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడానికి ముఖ్యకార్య నిర్వహణాధికారిచేసినకృషిఎంతోఅభినందనీయమని పేర్కొన్నారు. ఈ సేవలకు గుర్తింపుగానే రాష్ట్ర గవర్నర్ గారి చేతుల మీదుగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు లభించిందని కొనియాడారు.



భవిష్యత్తులోను జిల్లా పరిషత్తు, ప్రజాసేవలో, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటూ జిల్లా పరిషత్తుకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చారని ఆయన ఆకాంక్షించారు
జెడ్పీ సీఈవో వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదు ప్రక్రియలో సహకరించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారులందరికీ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, జిల్లా పరిషత్ ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ సామాజిక సేవా కార్యక్రమాలలో అందరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, జిల్లా రెడ్‌క్రాస్ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంతో పాటు ప్రతి నియోజకవర్గంలోనూ రక్తదాన శిబిరాలు (బ్లడ్ డొనేషన్ క్యాంపులు) నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.
కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ డి. శ్రీ లలిత గారు, జెడ్పీ పరిపాలనాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
(డీఐపీఆర్ఓ, కాకినాడ వారి జారీ)

# నేడు రెండొవ విడత సామూహిక వరలక్ష్మి వ్రతములుకార్యనిర్వాహణాధికారిణి కె. విజయ లక్ష్మి

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

నేడు రెండొవ విడత సామూహిక వరలక్ష్మి వ్రతములుఉదయం9:56నిమిషాలకునిర్వహించుట జరుగుచున్నదని ఆలయ కార్యనిర్వాహణాధికారిణి కె. విజయ లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దాపురం వాస్తవ్యులు, చుట్టు ప్రక్క గ్రామ మహిళలు ఈ సదా అవకాశమును వినియోగించుకోవలసిందిగా కోరుచున్నాము. సామూహిక వరలక్ష్మి వ్రతములకు హాజరు అగు మహిళలు తీసుకోని రావలసిన పూజ సామాగ్రి



కొబ్బరికాయ, అరటి పళ్లు, ఆకు చెక్క, కలశం, ప్రమిద వత్తులు, అగరబత్తి వగైరా తీసుకోని రావలెను.సామూహిక వరలక్ష్మి వ్రతములకు హాజరు అగు మహిళలకు దేవస్థానం నుండి పసుపు కుంకుమ, అక్షింతలు, గాజులు, జాకెట్, అమ్మవారి ఫోటో, స్టికర్,, పులిహోర ప్రసాదం ఇవ్వడం జరుగుతుంది.శ్రీ మరిడమ్మ అమ్మవారి కాలక్షేప మండపం నందు జరుగునని ఆలయ ఈ ఓ విజయ లక్ష్మి తెలిపారు.

## మాతృత్వం కార్యక్రమానికి కుర్చీలు బహుకరించిన వి.బి.పృథ్విరాజ్

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

కేరళ రాష్ట్రానికి చెందిన కీ:శే వడకుంపురం సత్యభామ జ్ఞాపకార్థం వారి కుమారుడు వడకుంపురం ఛారిటబుల్ స్పోర్ట్స్ అకాడమి అధినేత మరియు ప్రస్తుతం పెద్దాపురంలో నివసిస్తున్న వి. బి.పృథ్విరాజ్ మాతృత్వం కార్యక్రమానికి 12 కుర్చీలు బహుమతిగా ఇచ్చారని మన పెద్దాపురం తెలిపారు.ఈ సందర్భంగా పృథ్వి రాజ్ మాట్లాడుతూ కొన్ని వారాలుగా గర్భిణీ స్త్రీలకు మాతృత్వం కార్యక్రమం ద్వారా మంచి పోషక ఆహారాన్ని మన పెద్దాపురం గ్రూపు అందిచడం, చాలా ఆనందంగా ఉందని, అలాగే ఈ కార్యక్రమానికి సంభందించి ఒక మంచి పని చెయ్యాలనే ఆలోచనతో, సహాయం చేయాలన్న ఉద్దేశ్యంతో ఈయొక్క బహుమతిని ఇచ్చాన్నని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పెద్దాపురం టీమ్ వారు ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.




## భాష్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

శుక్రవారం కృష్ణాష్టమి వేడుక సందర్భంగా స్థానిక భాష్యం స్కూల్ సామర్లకోట నందు ముందస్తు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణ, గోపికలు వేషధారణలో వచ్చి అందరినీ అలరించి ఆనందపరిచారు. ఈ వేడుకలలో శ్రీకృష్ణుడు వేషధారణలో ఉన్నటువంటి చిన్నారులు ఉట్టి కొడుతుండగా గోపికలు వేషధారణలో ఉన్న చిన్నారులు కోలాటం ఆడి అందరికీ సంతోషాన్ని పంచారు.ఈ వేడుకను ఉద్దేశించి భాష్యం విద్యా సంస్థలు చైర్మన్ భాష్యం రామకృష్ణ , వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు చిన్నారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలో ప్రిన్సిపాల్ సూర్య, జడ్.సి ఓ శిరీష, హెచ్ఎం జ్యోతి దేవి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అపరిచితులు,అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలి**
**సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.ఆర్.కె**

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

అసాంఘిక శక్తుల కారణంగా వాహన చోరీలు, ఇళ్లచోరీలు జరుగుతున్నందున వాహనాలకు జిపిఎస్ ట్రాకర్లు, ఇళ్లకు సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేసుకుని అప్రమత్తతో ఉండాలని పెద్దాపురం సీఐ వై.ఆర్. కె. శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆటోలు బస్సుల్లో తిరిగే ప్రయాణికులు విలువైన వస్తువులు, నగలు,బంగారు ఆభరణాలు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పెద్దాపురం మండలం మరియు పరిసర ప్రాంతాల్లో ఏలేరు కాలువ ప్రవాహం ఎక్కువ ఉందని, చెరువులు నీటితో నిండి




ఉన్నందున యువత,పిల్లలు ఈతలకు వెళ్లకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

అపరిచితులు,అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. ఆర్.కె.శ్రీనివాస్ కోరారు.

## 32వార్డ్ ల ఓటర్లు జాబితా విడుదల
## మునిసిపల్ కమీషనర్ శ్రీకాంత్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

పురపాలక సంఘ కార్యాలయంలో కొత్త గా ఏర్పడిన 32వార్డ్ ల ఓటర్ల జాబితాను మునిసిపల్ ఆఫీస్ నందు గురువారం విడుదల చేసినట్లు మునిసిపల్ కమీషనర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీవో,ఎంఆర్ ఓ కార్యాలయంలలో కూడ ఓటర్లు జాబితా అందుబాటులో ఉన్నాయని, అలాగే మీ ఓటర్ కు సంబందించి ఏమైనా మార్పులు,చేర్పులు మరియు అభ్యంతరాలు ఉన్న యెడలు పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ కు దరఖాస్తు చేసుకోవాలని,అలాగే వారి ఆదేశాల మేరకు ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చు వరకు పరిగణలోకితీసుకోగలరని,



అదేవిధంగా ఓటర్లు లిస్ట్ కావలిసిన యెడల టౌన్ ప్లానింగ్ సెక్షన్ పురపాలక సంఘము వారిని సంప్రదించాలని మునిసిపల్ కమీషనర్ తెలిపారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో ఎన్ఆర్ఐ శశి యాదవ్ సేవా కార్యక్రమాలు
## ఉట్టి కొట్టే విజేతలకు స్కై ఫౌండేషన్ ద్వారా బహుమతులు

**యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యం-ఎన్ఆర్ఐ శశి యాదవ్**

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

కృష్ణాష్టమి సందర్భంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కృష్ణుని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఎన్ఆర్ఐ శశి యాదవ్ తెలిపారు.ముందుగా జిల్లా ప్రజలందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శశి యాదవ్ మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఆయా గ్రామాల్లో నిర్వహించే ఉట్టి కొట్టే కార్యక్రమాల్లో విజేతలకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు అందించనున్నట్లు శశి యాదవ్ తెలిపారు.నియోజకవర్గంలోని చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటికే ప్రత్తిపాడులో నిర్వహించిన ఉద్యోగ మేళా ద్వారా పలువురు విద్యావంతులైన యువతకు ఉద్యోగఅవకాశాలు కల్పించినట్లు తెలిపారు.భవిష్యత్తులోనూ నియోజకవర్గంలోని చదువుకున్న యువతకు అవసరమైన



సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.తమ పూర్వీకులు ప్రత్తిపాడు,పిఠాపురం,కాకినాడప్రాంతాల్లోనివసించేవారని, ఈ ప్రాంతంతో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని శశి యాదవ్ తెలిపారు.అందుకే స్కై ఫౌండేషన్ ద్వారా ప్రత్తిపాడు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు మీడియా ముఖంగా వెల్లడించారు.

## ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**--చిన్నికృష్ణుల వేషధారణతో అలరించిన విద్యార్థులు..**
**--అధినేత దాసం శేషారావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

ప్రత్తిపాడు మండలం ధర్మవరంలోని శ్రీ ప్రతిభ విద్యాలయ ఇంగ్లీష్ మీడియం ప్రాంగణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం ఎంతో ఉత్సాహంగా,ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు,గోపికల వేషధారణలో అలరించారు.తల్లిదండ్రులు తమ చిన్నారులను అందంగా ముస్తాబు చేసి పాఠశాలకు తీసుకువచ్చారు.ముందుగా శ్రీ ప్రతిభ విద్యాలయ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ దాసం వరలక్ష్మి,పాఠశాల అధినేత దాసరి శేషారావు రాధాకృష్ణులవిగ్రహాలనుపీఠంపైప్రతిష్ఠించి,



పూలమాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హారతి ఇచ్చారు.జై కృష్ణ.. జై జై కృష్ణ నినాదాల మధ్య చిన్నికృష్ణులు దహీ హండీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని మట్టి కుండను కొట్టి వేడుకలను సందడిగా మార్చారు.ఈ సందర్భంగా పాఠశాల అధినేత దాసరి శేషారావు మాట్లాడుతూ కృష్ణ జయంతి వేడుకల్లోఉత్సాహంగాపాల్గొన్నవిద్యార్థులు,తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.శ్రీకృష్ణ



జన్మాష్టమిప్రతిఒక్కరిజీవితంలోసంతోషం,శాంతి ,విజయాలను తీసుకురావాలని ఆకాంక్షిస్తూ పండగశుభాకాంక్షలుతెలిపారు.
ఈకార్యక్రమంలోఏవోనాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ప్రైమరీ ప్రధానోపాధ్యాయిని బి రాణి, ప్రైమరీ ఇన్‌చార్జ్‌నాగజ్యోతి,ఉపాధ్యాయినులుసుజాత,ఆశా రాణి,వీరమణి,వరలక్ష్మి,జ్యోతి,నాగలక్ష్మి,లలిత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రభుత్వ, అధికారుల నిర్లక్ష్యం - పెరుగుతున్న ప్రాణ నష్టాలపై తీవ్ర ఆందోళన

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ పెరిగిపోతున్నప్పటికీ, సంబంధిత అధికారులు మరియు ప్రభుత్వం చోద్యం చూస్తున్నాయని ప్రజల నుంచి తీవ్ర విమర్శలువ్యక్తమవుతున్నాయి.వరుస ప్రమాదాలతో అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయంత్రాంగంస్పందించకపోవడం పై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

**వరుస ప్రమాదాలు - పెరుగుతున్న మరణాలు:**
ఇటీవల చిలకలూరుపేట ప్రాంతంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మృతి చెందడం తీవ్ర విషాదం నింపింది.
తాజాగా నరసరావుపేట – విప్పర్ల మార్గంలో సిబిఐటి స్కూల్ బస్సును లారీ వెనుక నుంచి బలంగా ఢీకొన్న ఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. ఇలా రోజూ ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

**సింగిల్ రోడ్డు నరకాలు - అధికారుల మౌనం:**
నరసరావుపేట నుంచి నిర్దిష్ట ప్రాంతాల వైపు వెళ్లే



సింగిల్ రోడ్డు మార్గాలలో ప్రయాణం ప్రాణాల మీదకు వస్తోంది. ఇరుకైన ఈ మార్గాలలో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు రావడం, సిగ్నల్స్‌లేకపోవడంలేదావాటినిపాటించకపోవడంతో ఎదురు ఎదురుగా వాహనాలు వచ్చి ఢీకొంటున్నాయి. ఈ రోడ్లు ఒక మోస్తరు హోటల్ లేదాఇరుకైనసందులనుతలపించేలామారుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు.
ప్రభుత్వం మరియు అధికారుల స్పందనపై ప్రశ్నలు:
**కఠిన చర్యలు కరువు:** కేవలం నామమాత్రపు జరిమానాలు (పెనాల్టీలు) విధిస్తే సరిపోదని, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలను మరియు డ్రైవింగ్ లైసెన్సులను శాశ్వతంగా సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




స్పీడ్ నియంత్రణలు: వాహనాల వేగాన్ని గణనీయంగా తగ్గించేలా ప్రత్యేక జీవోలు జారీ చేసి, కఠిన ఆంక్షలు అమలు చేయాలని కోరుతున్నారు.

**ప్రాణాల మీద నిర్లక్ష్యం:** రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో రవాణా శాఖ, పోలీసులు విఫలమవుతున్నారని, ప్రజల ప్రాణాలను గాలికి వదిలేశారని విమర్శలు వస్తున్నాయి.
ఇప్పటికైనా అధికారులు, పోలీసులు నిద్రమత్తు వీడి రవాణా భద్రతపై దృష్టి పెట్టాలని, తరచూ ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి తక్షణ భద్రతా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## గొల్లప్రోలులో నూతన ఓటర్ల జాబితా ప్రచురణ..
## వార్డుల వారీగా ఫొటో ఎలక్టోరల్ జాబితాల విడుదల.

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గొల్లప్రోలు పురపాలక సంఘ పరిధిలో నూతన ఫొటో ఎలక్టోరల్ ఓటర్ల జాబితాలను గురువారం ప్రచురించారు. పురపాలక సంఘంలోని అన్ని వార్డులకు సంబంధించి ఓటర్ల వివరాలను వార్డుల వారీగా సిద్ధం చేసి ప్రజల పరిశీలనకోసంఅందుబాటులో ఉంచారు.ఎన్నికల సంఘం జారీ చేసిన సర్క్యులర్‌కు అనుగుణంగా 01-01-2026ను అర్హత తేదీగా పరిగణించి నూతన ఓటర్ల జాబితాలను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో నివసిస్తున్న అర్హులైన ఓటర్లు తమ పేర్లు, ఇంటి నంబర్లు, ఇతర వివరాలను ఆయా వార్డుల వారీ ఓటర్ల జాబితాల్లో పరిశీలించుకోవాలని సూచించారు.జాబితాలో పేర్లు నమోదయ్యాయా లేదా, వ్యక్తిగత వివరాలు సక్రమంగా ఉన్నాయా



అనే విషయాన్ని ప్రతి ఓటరు తప్పనిసరిగా సరిచూసుకోవాలని అధికారులు పేర్కొన్నారు. పేర్లు నమోదు కాకపోవడం, వివరాల్లో పొరపాట్లు ఉండటం వంటి సమస్యలు ఉంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన విధి విధానాల ప్రకారం సవరణలు, అభ్యంతరాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.
నూతన ఓటర్ల జాబితా ప్రచురణతో రానున్న




ఎన్నికలకు సంబంధించి ఓటర్ల వివరాల పరిశీలన ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా కొత్తగా ఓటు హక్కు పొందేందుకు అర్హత సాధించిన యువతతో పాటు పురపాలక పరిధిలోని ప్రతి ఓటరు తమ పేర్లను జాబితాలో పరిశీలించుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మల్లవరంలో గ్రామసభ.. 11 ప్రజా దరఖాస్తుల స్వీకరణ

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నిర్వహిస్తున్న 'ఒక నెల--నాలుగు సందర్శనలు'లిలి కార్యక్రమంలో భాగంగా గొల్లప్రోలు మండలం మల్లవరం గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు గ్రామానికి చేరుకుని ప్రజల సమస్యలు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, హౌసింగ్ తదితర శాఖల అధికారులు గ్రామస్తులతో సమావేశమై




వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామసభలో మొత్తం 11 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో భూముల సర్వేకు సంబంధించి 8 దరఖాస్తులు, ఇరిగేషన్ శాఖకు ఒకటి, ఆర్‌డబ్ల్యూఎస్‌కు ఒకటి, పాడాకు సంబంధించి మరో దరఖాస్తు ఉన్నట్లు వెల్లడించారు.అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు పంపించి నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో

## శ్రీ భారతి విద్యాలయలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...
## ఆకట్టుకున్న చిన్నారుల కృష్ణ, రాధ వేషధారణలు...

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

పిఠాపురం మండలంలోని కందరాడ గ్రామంలో ఉన్న శ్రీ భారతి విద్యాలయలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యాలయ కరస్పాండెంట్ జి ఆర్ తులసి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలోపండుగ వాతావరణాన్ని తలపించాయి. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేశ్రీకృష్ణజన్మాష్టమిప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.
ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికలవేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.చిన్నారులసంప్రదాయవస్త్రధారణ



లు, వారి హావభావాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శ్రీకృష్ణుడి జీవిత విశేషాలు, ఆయన బోధించిన ధర్మం, ప్రేమ, స్నేహం, సత్యం వంటి విలువలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడమే ఇలాంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.
వేడుకల్లో భాగంగా విద్యార్థులు భక్తి గీతాలు, నృత్యాలు,సాంస్కృతికకార్యక్రమాలనుప్రదర్శించారు. శ్రీకృష్ణుని జన్మవృత్తాంతాన్ని ప్రతిబింబించే కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు వారిలో సృజనాత్మకత,సాంస్కృతికవిలువలనుపెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యం నిరంతరం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గండి కొండలరావు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేశారు. వేడుకల సందర్భంగా విద్యాలయ ప్రాంగణమంతా భక్తి, ఆనందోత్సాహాలతో నిండిపోయి పండుగ శోభను సంతరించుకుంది.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శుక్రవారం ,సెప్టెంబర్,04, 2026

www.trinetnews.com

# రాయికల్ పట్టణ శివారులో వ్యక్తి ఆత్మహత్య కొందడి శ్రీనివాసరావుగా గుర్తేంపు వ్యక్తి

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026



మెడిపెల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంతో అనారోగ్యానికి గురై మానసిక వేదనకు లోనైన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడుఈ ఘటన జగిత్యాల రాయికల్ పట్టణశివారులో మంగళవారం చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. రాయికల్‌కు చెందిన కొందాడి శ్రీనివాసరావు (51) కొద్దిరోజుల క్రితం మేడిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అప్పటి నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మానసికంగా ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు. జీవితంపై విరక్తి చెంది రాయికల్ శివారులోని సిరికొండ రాజిరెడ్డి మామిడి తోటలో చెట్టుకు తాడుతో ఉరేసుకుని మృతిచెందాడు.మంగళవారం ఉదయం 10.30 గంటల సమయంలో మృతుడి భార్య కొందాడి కవిత (45) రాయికల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

# లచ్చా నాయక్ తండాలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం రూ.50 లక్షలతో ప్రారంభించినజగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని లచ్చా నాయక్ తండా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. రూ.20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం రూ.10 లక్షలతో నిర్మించనున్న మహిళా సంఘ భవనానికి భూమిపూజ చేశారు.

అలాగే రూ.20 లక్షల నిధులతో గ్రామంలో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి మదన్ మోహన్, డీఎల్పీఓ విమల, ఎంపీడీఓ నీరజ, తహసీల్దార్ వాహిదోద్దీన్, ఎంపీవో సలీం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సొల్లు సురేందర్, సర్పంచ్ గడ్డం గంగారాం, ఉప సర్పంచ్ బోడుగం రజిత, సర్పంచ్‌లు బాస మహేష్, మ్యాకల శేఖర్, ఉప సర్పంచ్ ఉపేందర్, కొలపాక రాజు, చెకుట శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి,గుర్రాల రాజేందర్ రెడ్డి, సుధాకర్ రావు, బాలె సత్యనారాయణ, రమేష్, మాజీ సర్పంచులు, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో ఈఎన్‌టీ స్పెషలిస్ట్‌గా చలామణి అవుతున్న అర్హత లేని వైద్యునికి నోటీసు జారీ చేసిన జగిత్యాల జిల్లా ఉప వైద్య అధికారి డా జైపాల్ రెడ్డి



ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో జగిత్యాల జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య అధికారి (డిప్యూటీ డీఎంహెచ్‌ఓ) డా. ముస్కు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

సూర్య హాస్పిటల్‌లో అర్హత లేని (ఉంక్వలిఫైడ్ ) వైద్యుడు ఈఎన్‌టీ స్పెషలిస్ట్‌గా వైద్య సేవలు అందిస్తున్నారనే ఫిర్యాదుల మేరకు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సంబంధిత వైద్యుల విద్యార్హతలు, వైద్య మండలి నమోదు (రిజిస్ట్రేషన్ ) వివరాలు, ఆసుపత్రి రికార్డులు మరియు ఇతర పత్రాలను పరిశీలించారు.

తనిఖీలో ప్రాథమికంగా గుర్తించిన అంశాల ఆధారంగా సూర్య హాస్పిటల్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేయబడింది. నిర్ణీత గడువులోగా వివరణ సమర్పించాలని ఆదేశించారు. అనంతరం అందిన వివరణను పరిశీలించి, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం మరియు ఇతర వర్తించే నిబంధనల ప్రకారం తగిన చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ తెలిపారు.

అనంతరం మెట్‌పల్లి పట్టణంలోని ఇతర ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం అమలును పరిశీలించారు. ఆసుపత్రులు తప్పనిసరిగా నమోదిత, అర్హత కలిగిన వైద్యుల ద్వారానే వైద్య సేవలు అందించాలని, చట్ట నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డా. ముస్కు జైపాల్ రెడ్డి హెచ్చరించారు. ప్రజలు అర్హత కలిగిన, నమోదిత వైద్యుల వద్ద మాత్రమే చికిత్స పొందాలని, అనుమానాస్పద వైద్య సేవలపై ఆరోగ్య శాఖకు సమాచారం అందించాలని కోరారు.

# మహబూబాబాద్ జిల్లా డీఈఓ ఏకైక కుమారుడు మృతి.. హైదరాబాద్‌లో విషాద రోడ్డు ప్రమాదం

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026



విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి ఏకైక కుమారుడు శ్రీ వేద్ హైదరాబాద్‌లో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషాద ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు, విద్యాశాఖ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది.శ్రీ వేద్ మృతి పట్ల ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సత్యనారాయణమూర్తి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి ఎంఈఓ కార్యాలయం ముందు సీఐటీయూ ధర్నా




ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంఈఓ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్ మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన వర్కర్లు చాలాకాలంగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని, వారి శ్రమకు తగిన వేతనం అందడం లేదని అన్నారు. ప్రతి మధ్యాహ్న భోజన వర్కర్‌కు కనీస వేతనం రూ.10,000 చెల్లించాలని డిమాండ్ చేశారు.

మధ్యాహ్న భోజనం వండేందుకు అవసరమైన వంట సరుకులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఉచితంగా అందించాలని, ప్రతి నెలా వర్కర్లకు సంబంధించిన బిల్లులను సకాలంలో చెల్లించాలని కోరారు.

అలాగే మధ్యాహ్న భోజన వర్కర్లకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, వంటకు అవసరమైన గ్యాస్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు.

మధ్యాహ్న భోజన పథకం ద్వారా వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్న వర్కర్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. వారి సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గద్దల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

డిమాండ్లు:మధ్యాహ్న భోజన వర్కర్లకు కనీస వేతనం రూ.10,000 ఇవ్వాలి.వంట సరుకులను ప్రభుత్వమే ఉచితంగా అందించాలి.ప్రతి నెలా బిల్లులను సకాలంలో చెల్లించాలి.పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి.వంట గ్యాస్ సౌకర్యం ప్రభుత్వం కల్పించాలి.

# నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమాలు చేరువ చేయడమే లక్ష్యం



- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి
-లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

నిరుపేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువ చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డిఅన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రేషన్ కార్డులకు సంబంధించి లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్ ఉపసర్పంచ్ వారణాసి శ్రీనివాసులు, తాసిల్దార్ విజయ్ కుమార్ లతోకలిసి లబ్ధిదారులకుస్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో రకాల అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, తాసిల్దార్ విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్, ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు, వార్డు సభ్యులు, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, జి పి ఓ లు, గ్రామ యువకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈఫోటో రైట్ అప్ 4 సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్లరాజేష్ రెడ్డి.

# సర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహా శబరిష్

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026





గురువారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మహబూబాబాద్ పట్టణంలోనీ హనుమంతుని గడ్డ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్, పద్మశాలి భవన్, పోలింగ్ కేంద్రాలలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు నోటీసులు అందించడం కొనసాగుతుందని, అందించిన నోటీసులకు సంబంధించి (11) రకాల గుర్తింపు కార్డులను సంబంధిత బూతు లెవల్ అధికారులకు అందజేసి తమ ఓటును పరిరక్షించుకోవాలని కలెక్టర్ కోరారు, జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన షెడ్యూల్ ప్రకారం సంబంధిత సిబ్బంది విధులు నిర్వహించాలని ప్రతిరోజు ఆన్లైన్లో నివేదికలను అప్లోడ్ చేయాలని, ఇంకా రాని నోటీస్ అందుకున్న ఓటరు కు స్వయంగా కానీ ఫోన్ ద్వారా కానీ సమాచారం అందించి అవగాహన కల్పించాలని కలెక్టర్ సంబంధిత బూతు లెవల్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేశ్వరి, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉపేందర్, ఉప తాహసిల్దార్ నాగరాజు, రాజు, తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రతకు 40 బారికేడ్లు అందజేత.

-వెళ్ళంకి ఫుడ్స్ చైర్మన్ శంకర్‌రావు ఆర్థిక సహకారంతో పోలీస్ శాఖకు బారికేడ్లు.
-రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి ఎమ్మెల్యే బాలు నాయక్.






ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు వాహనదారులు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెళ్ళంకి ఫుడ్స్ అధినేత వెళ్ళంకి శంకర్‌రావు తన ఆర్థిక సహకారంతో దేవరకొండ పోలీస్ శాఖకు 40 రోడ్డు భద్రత బారికేడ్లను తయారు చేయించి అందజేశారు. చింతపల్లి మండలం తీదేడు గేటు వద్ద ఉన్న వెళ్ళంకి ఫుడ్స్ వ్యవసాయ క్షేత్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో బారికేడ్లను పోలీస్ శాఖకు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ బారికేడ్లను పరిశీలించి, ప్రజల భద్రత కోసం తన వంతు సహకారం అందించిన దాత వెళ్ళంకి శంకర్‌రావును అభినందించారు.

ప్రమాదాల నివారణకు బారికేడ్లు ప్రజలకి ఎంతో మేలు జరుగుతుందనివారు మాట్లాడడం జరిగింది

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై రాకపోకలు అధికంగా ఉంటాయని, ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ఈ బారికేడ్లను ఏర్పాటు చేయడం ద్వారా వాహనాల వేగాన్ని నియంత్రించడంతో పాటు రహదారి భద్రతను మెరుగుపరచవచ్చని అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఇటువంటి సామాజిక కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.

రోడ్డు భద్రత విషయంలో ప్రజలు, వాహనదారులు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, అతివేగానికి దూరంగా ఉండటం, రాత్రివేళల్లో జాగ్రత్తగా ప్రయాణించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వెళ్ళంకి ఫుడ్స్ అధినేత శంకర్‌రావు మాట్లాడుతూ.. రోడ్డు భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. భవిష్యత్తులో అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసేందుకు సహకరిస్తానని చెప్పారు.

ఒక సీసీ కెమెరా ద్వారా అనేక ప్రాంతాల్లో నిఘా కొనసాగించవచ్చని, నేరాల నియంత్రణతో పాటు ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని అన్నారు. పోలీస్ శాఖకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల కృషి అభినందనీయంఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. ప్రజల భద్రత శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. రహదారులపై బారికేడ్ల ఏర్పాటు వల్ల ట్రాఫిక్ నియంత్రణ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

ప్రజల భద్రత కోసం ముందుకు వచ్చి 40 బారికేడ్లను అందించిన వెళ్ళంకి శంకర్‌రావు సేవాభావాన్ని ఎమ్మెల్యే బాలు నాయక్‌తో పాటు పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ. కొండమల్లేపల్లి సీఐ, దేవరకొండ సీఐ, కొండమల్లేపల్లి ఎస్ఐ, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జటావత్ హరి నాయక్, మాజీ ఎంపీపీ కొండూరు పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, తీదేడు మాజీ సర్పంచులు జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, చందంపేట మండల అధ్యక్షుడు దొండేటి మల్లా రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, విపిఓ విజయ్ , కార్యదర్శులు కిరణ్ కుమార్, చంద్రశేఖర్, కసారపు శ్రీను, గునమోని కొండల్, నర్సింహారెడ్డి, నవీన్, రామవత్ హనుమ నాయక్,భగ్గు, శివర్ల శంకర్ యాదవ్, గునమోని శ్రీనివాస్, కలగొని రాజశేఖర్, కొరివి యాదగిరి, మద్రు మీనా రావు, పల్లెటి నర్సింహ, సందే లక్ష్మయ్య, రాశిక వెంకటేష్, గునమోని అంజయ్య, తిరుపతి, బసు, శ్రీను, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగంపై వివక్ష చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బి ఆర్ ఎస్ సమరభేరి

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ ర్యాలీలు చేస్తున్నరని సిగ్గుందా ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నాయకుడు సుంకె రవిశంకర్ ఆరోపించారు. గురువారం కోడిమ్యాల అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల అసమర్థ పాలనను నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ,

ఎన్నికల ముందు రైతులకు రూ.15 వేల రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, మహిళలకు రూ.4 వేల పింఛన్, వికలాంగులకు రూ.6 వేల పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. “రైతులకు రూ.15 వేల రైతు భరోసా ఇచ్చి రోడ్డుపైకి రావాలి.. లేదంటే ఏ ముఖం పెట్టుకొని ర్యాలీలు నిర్వహిస్తున్నారు” సిగ్గుందా అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. కోడిమ్యాల మండలంలో ఇప్పటికీ అనేక మంది రైతులకు రుణమాఫీ పూర్తిగా జరగలేదని ఆయన ఆరోపించారు. రైతులకు ఎరువులు, విత్తనాల కోసం ఇబ్బందులు తప్పడం లేదని, కాంగ్రెస్ పాలనలో రైతులు మళ్లీ అప్పుల కోసం సావకారులను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడిందన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కె. చంద్రశేఖర్ రావు రైతుబంధు, రైతుబీమా, సాగునీరు, 24 గంటల విద్యుత్ వంటి పథకాలతో రైతులకు అండగా నిలిచారని రవిశంకర్ పేర్కొన్నారు. రైతు ఏ కారణంతో మరణించినా రూ.5 లక్షల రైతుబీమా అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ సరఫరా లేదని, సాగునీటి సమస్యలు పెరిగాయని విమర్శించారు. కన్నెపల్లి పంపుల వద్ద పెద్ద మొత్తంలో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కోడిమ్యాల మండలంలో అనేక ప్రాంతాల్లో నాట్లు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను 1000 రోజులు గడిచినా అమలు చేయలేదని రవిశంకర్ ఆరోపించారు. ప్రజలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, అన్ని వర్గాల సమస్యలపై బీఆర్‌ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.

**-ఇంటి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలి**
**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**-సిరిసిల్లలో 710 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, సొంత ఇంటి కల సాకారం చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు

మొదటి విడత కింద మంజూరు అయి నిర్ణీత సమయంలో ఇండ్లు నిర్మించుకొని వారి స్థానంలో నూతనంగా 710 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఆద్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, ఆయా మండలాల లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి మంజూరు పత్రాలు అందజేశారు.

ఆయా మండలాల వారికి స్టాల్లు ఏర్పాటు చేసి.. అధికారులు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. స్టాళ్లలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు.

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతుందని స్పష్టం చేశారు. అలాగే ఆయా





గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో కూలీలకు ఉపాధి, వివిధ వృత్తుల వారికి పని, దుకాణదారులకు వ్యాపార లావాదేవీలు కొనసాగుతు న్నాయని వెల్లడించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని పేర్కొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. పథకాల అమలులో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా ఉందని తెలిపారు. తమిళనాడులో ఉచిత విద్యుత్, కేరళలో ఉచిత బస్సు లాంటి పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. రైతులకు రూ.రెండు లక్షల వరకు రుణ మాఫీ చేశామని తెలిపారు. నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నూతన పెన్షన్లు ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. జిల్లాలోని ధార్మిక, కార్మిక క్షేత్రాల అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారు ఇండ్లు వేగంగా పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

సొంత ఇల్లు ప్రతి ఒక్కరి కల..

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... సొంత ఇల్లు నిర్మాణం ప్రతి ఒక్కరి కల అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారు ప్రభుత్వం నిర్ణయించిన విస్తీర్ణంలో ఇల్లుకు త్వరితగతిన ముగ్గు పోసుకోవాలని సూచించారు. ప్రతి మండల కేంద్రంలోని మోడల్ హౌస్ లను తప్పనిసరిగా సందర్శించాలని, ప్రభుత్వం ఇచ్చే రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయంతోనే ఇల్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

రెండో విడత కింద ప్రతి నియోజకవర్గానికి 2,000 ఇండ్లు చొప్పున మంజూరు చేసిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి నాలుగు దశల్లో మొత్తం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుందని వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ అధికారులు లబ్ధిదారుల ఇంటికి వచ్చి ఇండ్ల నిర్మాణ దశల ఫోటోలు తీస్తారని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి.. గృహ ప్రవేశాలు చేసి.. ఆనందంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు తిరుపతి, ఎల్లయ్య, రాజు, స్వరూప, సబేరా బేగం, రాణి, రాములు నాయక్, విజయ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మొలగవల్లి విద్యార్థులపై ఆర్టీసీ నిర్లక్ష్యం.బస్సు ఫుల్ అంటూ విద్యార్థులను ఎక్కించుకోరా! ప్రమాదం జరిగితే బాధ్యులెవరు.

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026-

ఆలూరు మండలం మొలగవల్లి గ్రామం నుంచి ఆలూరు జూనియర్ కళాశాలలకు మరియు ఇతర పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఉదయం ఆర్టీసీ బస్సు ప్రయాణం నరకప్రాయంగా మారింది. బస్సు పూర్తిగా నిండిపోయిందంటూ విద్యార్థులను ఎక్కించుకోకపోవడంతో, కళాశాల సమయం మించిపోతుందనే ఆందోళనతో విద్యార్థిని విద్యార్థులు ప్రైవేట్, ద్విచక్ర వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

విద్యార్థుల భద్రత కంటే బస్సు ఫుల్ అనే కారణమే ముఖ్యమా? అని తల్లిదండ్రులు ఆర్టీసీ అధికారులను



ప్రశ్నిస్తున్నారు. ఇలా ఇష్టానుసారంగా ఇతర వాహనాల్లో ప్రయాణించే క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే విద్యార్థుల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి కళాశాల సమయానికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయడంతో పాటు, మొలగవల్లి విద్యార్థుల ప్రయాణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించకపోతే విద్యార్థుల భద్రత కోసం ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఎవరూ లేరు నాయకులు, కార్యకర్తలు మోసపోకండి.

## ఆలూరు జనసేన ఇంచార్జ్ రేసులో బోయ నాగవేణి, అలియాస్ లేఖ మరియు లాయర్ ప్రవీణ్ కుమార్ .

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

ఆలూరు నియోజకవర్గానికి ఇప్పటివరకు జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎవరినీ ఇన్చార్జిగా నియమించలేదు. జనసేన పార్టీ బలోపేతం చేయడానికి యోగ్యులు అనుకున్న వారు ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పదవులకు దరఖాస్తులు చేసుకున్నారు కానీ ఇంతవరకు అధిష్టానం ఎవరినీ ఇన్చార్జిగా నియమించలేదు. అయితే మాజీ ఆలూరు నియోజకవర్గం పిఓసి గా ఉన్న తేరేకల్ వెంకప్ప సెప్టెంబర్ రెండవ తారీకు జరిగిన మాజీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో వేసిన బ్యానర్లలో తానే ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ అని రాసుకోవడం పార్టీ సిద్ధాంతాలను దెబ్బతీయటమే అవుతుంది అని బోయ నాగవేణి అలియాస్ లేఖ మరియు లాయర్ ప్రవిన్ అన్నారు. ఆలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం అయి ఉంటే పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రెండు ప్రాంతాలలో జరగడం విశేషం అన్నారు. ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీలో అంతర్గత విభేదాలు రోజురోజుకు బలపడుతున్నాయన్నారు. అందుకు నిదర్శనం ఆలూరు లో మొట్టమొదట జనసేన పార్టీ కండువా కప్పుకున్న నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే అతనే చత్రపతి శివాజీ అని వారు అన్నారు. నియోజకవర్గాల ఇన్చార్జిల నియమకం జరిగే వరకు ఎక్కడ సభలు సమావేశాలు నిర్వహించకూడదు మీ క్యాడర్లను ప్రకటించకూడదు అని అధిష్టానం ఆదేశాలు ఉన్నా వాటిని పక్కన పెట్టి తెర్నేకల్ వెంకప్ప సొంత వ్యవహారం జరుపుతున్నాడని గ్రామాలలోని జనసేన పార్టీ నాయకులు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. ఆలూరు లో జరిగిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు వచ్చిన ప్రజలు కార్యకర్తలు అభిమానులు కనీసం వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతూ ఓవారి వారి గ్రామాలు చేరుకున్నారని ఆమె అన్నారు. వచ్చిన వారికి భోజనం వసతి కల్పించారు కానీ ఆ భోజనం తినడానికి ప్లేట్లు లేక భోజనం దొరుకుతుందో లేదో అనే ఆత్రుతతో ఆకలిగా ఉన్నవారు తిని పడేసిన విస్తరిని తీసుకొని అందులో అన్నం పెట్టించుకుని తిన్నారని కొంతమంది జనసేన పార్టీ కార్యకర్తలు ఆలూరులో టీ బంకుల దగ్గర మాట్లాడుకోవడం విశేషం. పార్టీని బలోపేతం చేయాలని ఉద్దేశం ఉంటే ఇలాంటి కార్యక్రమాలకు వచ్చిన వారు అసౌకర్యాలకు గురై అనేక ఇబ్బందులు పడుతూ వారి వారి గ్రామాలు చేరుకున్నారు. మరొకసారి ఇలాంటి కార్యక్రమాలకు రావాలంటే వారు ముందుకు వచ్చే ప్రసక్తి ఉందా ఇలాంటి పరిస్థితి ఎందుకు కల్పించారు జనసేనపార్టీకి అపకీర్తి తేవడానికి కదా అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జన సైనికులు






ఆత్మస్థైర్యంతో ఉండి మన పార్టీని బలోపేతం చేసుకునేందుకు రాబోవు దినాలలో సమర్ధవంతులైన వ్యక్తులను ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జిలుగా అధిష్టానం నిర్ణయిస్తుంది అంతవరకు కార్యకర్తలు నాయకులు సమయమును పాటించి మంచి నాయకుడి కోసం ఎదురు చూడాలని ఆమె జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో హాజరై అందరినీ ఆకట్టుకున్నారు.

కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులకు శ్రీకృష్ణుడి చిత్రపటం గీయడం మరియు "కృష్ణుడి బోధనలు విద్యార్థి జీవితంలో వాటి ప్రాముఖ్యత" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం ఉట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది

శ్రీకృష్ణుడి బోధనల్లోని కర్తవ్యనిష్ఠ, ధైర్యం, ఏకాగ్రత, నిజాయితీ వంటి విలువలను విద్యార్థులు తమ జీవితంలో ఆచరించాలని ఉపాధ్యాయులు



సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు




పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించే విధంగా ఈ వేడుకలు ఎంతో ఆనందోత్సాహాలతో జరిగాయి.

# గోలి చంద్రయ్య మృతి చాల బాధాకరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చెసిన కేతావత్ బీల్యా నాయక్.





ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు గ్రామానికి చెందిన గోలి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి చంద్రయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిపారు, అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ మాట్లాడారుఈ కార్యక్రమంలో నాదిరి శ్రీశైలం,కోన్రేడి పోషయ్య,మహ్మద్,షంషోద్దిన్,అనుమంతుల వెంకటయ్య, రమేష్, జైపాల్ నాయక్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీగంగాదేవి అమ్మవారి జాతరను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు





ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

భీమవరం రెస్ట్ హౌస్ రోడ్డులోని శ్రీగంగాదేవి అమ్మవారి దేవస్థానంలో ఆలయ కమిటీ, జాలర్ల సంఘం సొసైటీ ఆధ్వర్యంలో అమ్మవారి జాతర మహోత్సవాన్ని గురువారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. అమ్మవారిని దర్శించుకుని పూజ కార్యక్రమాలతో అమ్మవారి జాతరను ప్రారంభించారు. ఆలయ కమిటీ, జాలర్ల సంఘం సొసైటీ సాంప్రదాయ బద్దంగా ప్రతి సంవత్సరం అమ్మవారి జాతరను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆలయ కమిటీ, జాలర్ల సంఘం సొసైటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026 )

గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి.

ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికలు వంటి సంప్రదాయ వేషధారణలో పాఠశాలకు విచ్చేయడంతో పాఠశాల ప్రాంగణం మొత్తం రంగురంగులతో నిండిపోయింది.

అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం అందరినీ అలరించింది. విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టిని కొట్టగా, పైనుండి పూల వర్షం కురిసి చిన్నారులపై పడటంతో ప్రాంగణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది.

ఈ వేడుకల ద్వారా చిన్నారులు శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను, చరిత్రను తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్లు శ్రీ రామకృష్ణ , మమత హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. వారి రాకతో పాఠశాల ప్రాంగణంలో భక్తి భావంతో కూడిన నూతన వాతావరణం



నెలకొంది.మొదట కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులు చిన్నారులకు భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని దీవించారు.ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ





ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సహకారంతో మంజూరైన పత్రాలను సర్పంచ్ నల్ల రాజు ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ నరేందర్ పంపిణీ చేశారు. గాదెపల్లి మహేష్, మాడవేణి నవ్య, వెల్మల గంగుబాయి, వేముల నర్సు కు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మరియు పంచాయతీ సెక్రటరీ, కాంగ్రెస్ నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో 'నాయక్'ల సంచలనం-ఒకే కుటుంబంలో ముగ్గురు డాక్టర్లు

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

కర్నూలు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కురుకుంద గ్రామ ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో పనిచేస్తున్న గిరిజన ఉపాధ్యాయుడు కాట్రావత్ జవహర్ నాయక్ కుమారుడు సాయి సంతోష్ నాయక్ ఎంబిబిఎస్ సీటు సాధించడం జరిగింది. లక్ష్య సాధనలో ముగ్గురు పిల్లల దిగ్విజయం, సంతోషంలో తల్లిదండ్రులు కె.జవహర్ నాయక్, శారదబాయి లు మునిగి తేలుతున్నారు.

కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు. సాయి సంతోష్ నాయక్. జాతీయ స్థాయిలో నిర్వహించిన 2026 నీట్ పరీక్ష ఫలితాల్లో ఆయన విశేష ప్రతిభ కనబరిచారు. మొత్తం 495 మార్కులు సాధించిన కె. సాయి సంతోష్ నాయక్, ఆల్ ఇండియా ఎస్టీ కోటా విభాగంలో 977వ ర్యాంకును సొంతం చేసుకున్నారు. ఈ అత్యుత్తమ ర్యాంకుతో ప్రతిష్టాత్మకమైన కర్నూలు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ (ఎంబీబీఎస్) సీటును కైవసం చేసుకున్నారు.

సంతోష్ విజయం వెనుక వారి కుటుంబ కృషి ఎంతగానో ఉంది. ఇప్పటికే ఈ దంపతుల ఇద్దరు పిల్లలు వైద్య విద్యను అభ్యసిస్తుండగా, ఇప్పుడు మూడో కుమారుడు సాయి సంతోష్ నాయక్ కూడా మెడికల్ సీటు సాధించడంతో ఆ ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది. ఒకే కుటుంబం



నుంచి ముగ్గురు పిల్లలు వైద్య రంగాన్ని ఎంచుకుని, ఉన్నత విద్యకు ఎంపిక కావడంపై తల్లిదండ్రులు అమితానందం, హర్షం వ్యక్తం చేస్తున్నారు. పిల్లల క్రమశిక్షణ, నిరంతర శ్రమే ఈ రోజు తమను సమాజంలో గర్వపడేలా చేసిందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.కాట్రావత్ జవహర్ లాల్ నాయక్ కుమార్తెలు ప్రియాంక భాయి, ప్రీతి బాయి, కుమారుడు సాయి సంతోష్ నాయక్ కు బంధువులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు, స్థానికులు శుభాకాంక్షలు తెలియజేసి, అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి కొడుకు. కూతుర్లకు మొక్కలు బహుకరించిన.... హరిత మిత్ర అవార్డు గ్రహీత. ప్రకృతి ప్రేమికుడు. దైద వెంకన్న.

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

పట్టణానికి చెందిన ప్రకృతి ప్రేమికుడు. హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న. స్రవంతిలా కుమారుడు. హర్షిత్. కూతుర్లు. హర్షిత. హర్షిక జన్మదినం సందర్బంగా వారికి శుభాకాంక్షలు తెలిపి అనంతరం తల్లిదండ్రులు వారికి గులాబీ మొక్కలు బహుకరించారు. వీరి ప్రతి పుట్టిన రోజును పురస్కరించుకొని మొక్కలు ఇస్తూ ఉంటారు.ఇప్పటి వరకు వీరు నాటిన మొక్కలు 132 మొక్కలు ఉన్నాయి.అంతరించి పోతున్నా జీవ వైవిద్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది.చెట్లు లేకుంటే రాబోయే రోజులల్లో ప్రకృతి వైపారీత్యాల వాళ్ళ మానవ జీవితం అతరించి పోయే ప్రమాదం ఉండి.



మొన్నటికి మొన్న నేపాల్లో ఏమి జరిగిందో అందరికి తెలుసు ఇప్పటికైనా ప్రకృతిని కాపాడుకుందాం అన్నారు.

## కోట సతీష్ జన్మదినం సందర్భంగా కంటి ఆపరేషన్‌కు ఆర్థిక సహాయం

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

తొర్రూర్(సెప్టెంబర్ 03)లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ వనం మోహన్ అధ్యక్షతన కోట సతీష్ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా నిరుపేదలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఐ చారిటబుల్ ట్రస్ట్ మరియు హాస్పిటల్‌లో ఒక నిరుపేద వ్యక్తి కంటి ఆపరేషన్‌కు అయ్యే వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2,500 ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఈ ఆర్థిక సహాయాన్ని లయన్స్ పెద్దలు, పూర్వ జిల్లా గవర్నర్ లయన్ డా. రాజేందర్ రెడ్డి సమక్షంలో ఐ హాస్పిటల్‌కు పంపించడం జరిగింది.

జన్మదిన వేడుకలను ఆడంబరంగా నిర్వహించకుండా, అవసరమైన వారికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో



కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ లయన్ కందకట్ల సోమశేఖర్, సెక్రటరీ లయన్ పారిపల్లి శ్రావణ్ కుమార్, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ పద్మం యాదగిరి, ఉపాధ్యక్షుడు లయన్ రాగి శ్రీనివాస చారి, లయన్స్ సభ్యులు లయన్ ఆడెపు స్వామి, లయన్ బీజ్జల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ పి.షేక్షావలి







ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

పాములపాడు మండలంలోని, బానకచర్ల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో కంటి వైద్య నిపుణులు పి. షేక్షావలి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఆయన పాఠశాలలోనివిద్యార్థులకుకంటి పరీక్షలు నిర్వహించగా, కొంతమంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించిన, వారికి ఉచిత కళ్లఆద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా కంటి వైద్యులు పి. షేక్షావలి మాట్లాడుతూ ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, ఇతర డిజిటల్ పరికరాలను ఎక్కువసేపు చూడకుండా పరిమితంగా వినియోగించాలని, మొబైల్ ఫోన్‌ను కళ్లకు దగ్గరగా పెట్టుకుని చూడకూడదని సూచించారు. చదువుకునే సమయంలో సరైన వెలుతురు ఉండేలా చూసుకోవడంతో పాటు, కళ్లకు తగిన విశ్రాంతి ఇవ్వాలని తెలిపారు.

కంటి ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు లభించే ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పాలు, వంటి పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. కళ్లలో ఇబ్బందులు, చూపు మందగించడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే కంటి వైద్యులను సంప్రదించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన విఫలం బి ఆర్ఎస్ నాయకుల నిరసన



ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ మరియు మండల అధ్యక్షులు కరిపే శ్యాంసుందర్ కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అందుకు నిరసనగా సెప్టెంబర్ 2 నుండి 8వ తేదీ వరకు ముధోల్ నియోజకవర్గం లో నిరసన కార్యక్రమం ఉంటుందని.సెప్టెంబర్ 3వ తేది రోజు మండల కేంద్రం లోని వ్యవసాయ అధికారి కార్యాలయం ముందర నిరసన ఉంటుందని కావున బి ఆర్ ఎస్ కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమన్ని విజయవంతం చేయాలని జడ్పీ మాజి చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చిన్న రావ్, మాజీ ఎంపీపీ సాగర్, మాజీ ఎంపీటీసీ సాయన్న, మాజి సర్పంచ్ దిగంబర్,సోషల్ మీడియా అధ్యక్షుడు బండి ప్రశాంత్,సందీప్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన సుప్రియకు చేయూత

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

లోకేశ్వరం మండల కేంద్రంలో తోకల ముత్తవ్వ ఎంబీబీఎస్ సీటు సాధించడంతో గంగాపుత్ర కులస్తులు అభినందించారు. ఆమె వైద్య విద్యకు ఆర్థికంగా అండగా ఉండేందుకు గంగాపుత్ర కులస్తులంతా కలిసి రూ.20 వేల సాయం అందించారు. ముత్తవ్వ కష్టపడి సాధించిన విజయాన్ని స్పూర్తిగా తీసుకోవాలని, భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే లోకేశ్వరం గ్రామంలోని అంబకంటి ముత్తన్న ఆర్థిక సాయం అందజేశారు సుప్రియ కు ఎంబిబిఎస్ సీట్ రావడంతో సర్పంచ్



కపిల్‌మరియుపలువురుయువకులు అభినందించారుఈ. కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

## మొలగవల్లి కొట్టాల లో బి వి జి రామ్ జి ఉపాధి పనులను పరిశీలించిన ఏ పీ ఓ శ్రీనివాసులు.

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

ఆలూరు మండలం పరిధిలోని మొలగవల్లి కొట్టాల గ్రామంలో జరుగుతున్న బివిజి రాంజీ ఉపాధి పనులను ఆలూరు ఏపీ ఓ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ శివప్ప, ఈ సీ రాఘవేంద్ర,ఫీల్డ్ అసిస్టెంట్ మారెన్న మరియు మేటిల ఆధ్వర్యంలో బీవీజీ రాంజీ ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో ఏపీవో శ్రీనివాసులు మాట్లాడుతూ క్రమ పద్ధతిలో పనులు చేయాలి, ఎండ తీవ్రత ఉన్నప్పుడు కొంత సేద తీరి తదుపరి పనులు మొదలు చేయాలన్నారు. అదే విధంగా ఉపాధి పనుల నియమ నిబంధనలు ప్రతి ఒక్క కూలికి అర్థమయ్యే విధంగా ఆయన వివరించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు పనులు చేయడం సాధ్యం కాదు ప్రతి ఒక్కటి కంప్యూటర్వీకరించి ఆలూరు నుండి ఢిల్లీ వరకు మీ ఫోటోలు అందుబాటులో ఉంటాయి మీరు చేసే పనులను వారు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే మీకు నీ డబ్బులు మీ ఖాతాలలో జమ అవుతాయి అని అన్నారు. ముఖ్యంగా మీ గ్రూపులో 10 మంది కూలీలు ఉంటే 9 మంది ఫోటోలు దిగి మీరు మేము ఫోటోలు దిగాము అయిపోయింది అనుకుంటే అది పొరపాటే, ఎందుకంటే పదిమంది ఖచ్చితంగా ఫోటోలు దిగితేనే కంప్యూటర్ మీ పని దినాన్ని స్వీకరిస్తుంది లేదంటే అది ఆమోదింప చేయదు అలా జరిగినప్పుడు మీకు ఆ దినము కూలి రాదు కావున పదిమంది ఫోటోలు దిగి పని చేస్తేనే మీకు పని డబ్బులు పడతాయని అన్నారు. ఒక్కసారి ఫోటో దిగితే ప్రయోజనం లేదు రెండవసారి ఫోటో దిగితేనే మీ పని డబ్బులు మీ ఖాతాల్లో జమ అవుతాయి అని అన్నారు. మేము చేసిన పనికి కూలి డబ్బులు రాలేదని







మీరు అపోహలకు పోకుండా ఎవరో చెప్పిన మాటలు వినకుండా ఉండండి నెలకు ఒక్కసారి మీ ఖాతాలలో మీ డబ్బులు కచ్చితంగా పడతాయని అన్నారు. మీ గ్రూపులో పదిమందికి ఒకరు తగ్గి వేరే గ్రూపులో వారిని మీ గ్రూపులో పెంచుకొని ఫోటో దిగితే అది కూడా కంప్యూటర్ తీసుకోదు కావున గ్రూపులో ఎంతమంది ఉంటే ఎంతమంది మొదటి ఫోటో దిగిన వారు రెండవ ఫోటో కూడా దిగాలి అని ఆయన కూలీలకు వివరంగా వివరించారు. ఉపాధి కూలీ డబ్బులు ఒక్కోసారి ఆలస్యంగా మీ ఖాతాలకు జమ కావచ్చు అలాంటప్పుడు మీరు ఇబ్బందులు పడే అవకాశం ఉంది కావున భార్య భర్త ఇద్దరూ ఉపాధి పనికి రాకుండా ఒకరు వేరే పని చూసుకుంటే మన కుటుంబాలు సాఫీగా సాగుతాయని ఆయన అన్నారు. గతంలో 100 రోజులు పని ఉండేది అయితే ఇప్పుడు 120 రోజులు పని కల్పిస్తూ కూలీ డబ్బులు కూడా రోజుకు 312 మీకు చెల్లిస్తున్నారని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయించేవారు. ప్రస్తుతం బీవీజీ రాంజీ పథకం అమలులోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు సమకూరుస్తున్నారని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి మీకు రావలసిన కూలీ డబ్బులను పొందే హక్కు మీకుంది అని అన్నారు. ఏ పని చేసినా క్రమం తప్పకుండా అధికారులు ఇచ్చిన కొలతలను తూజా తప్పకుండా చేయాలని ఆయన ఉపాధి కూలీలకు సూచించారు. ఏ చిన్న పొరపాటు చేసుకున్న మీకు డబ్బులు రాకపోతే నేను బాధ్యుడను కాను. 18 సంవత్సరాలు వయసు ఉండి మరియు వివాహం చేసుకున్నవారు ఎవరైనా జాబ్ కార్డు కావాలి అంటే మీరు అర్జీ పెట్టుకుంటే మేము జాబ్ కార్డులు మంజూరు చేస్తామని ఆయన తెలియజేశారు. అదేవిధంగా చిన్న సన్న కారు రైతులకు మామిడి, నిమ్మ, కొబ్బరి, నారింజ మొక్కలను ఉచితంగా ఇచ్చి వాటిని పోషించేందుకు ప్రభుత్వమే నిధులు సమకూరుస్తుంది ఆసక్తిగల రైతులు తమ తమ పొలాలలో ఈ మొక్కలను పెంచి వాటి నుండి ఆదాయం పొందాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేటీలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## రాయికల్ విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

విద్యార్థినీవిద్యార్థులు అందరూ గోపిక ,కృష్ణ వేషధారణ లో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు.

చిన్ని కృష్ణులు ఉట్టి కొట్టే సమయంలో తోటి విద్యార్థినీవిద్యార్థులందరు ఎంతో ఆనందోత్సహాలతో కేరింతలు కొట్టారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూమనం కృష్ణాష్టమి పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నాము. హిందువులకు ఇది అత్యంత పవిత్రమైన పండుగ. ద్వాపర యుగంలో కంసుడి చెరసాలలో దేవకీ, వసుదేవులకు శ్రీకృష్ణుడు జన్మించాడు. లోకంలో అధర్మాన్ని నశింపజేసి, ధర్మాన్ని రక్షించడానికి ఆయన అవతరించాడు.కృష్ణుడు చిన్నప్పుడు రేపల్లెలో నందుడు, యశోదల వద్ద పెరిగాడు. బాల్యంలో కృష్ణుడు చేసిన అల్లరి పనులు, లీలలు అందరినీ ఆకట్టుకుంటాయి. ఆయనకు వెన్న అంటే ఎంతో ఇష్టం.



అందుకే ఆయనను 'నవనీత చోరుడు' అని పిలుస్తారు.ఈ పండుగ రోజున ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని, పూలతో అలంకరిస్తారు. శ్రీకృష్ణుడి పాదాల గుర్తులను గుమ్మం నుండి పూజా గది వరకు వేస్తారు. కృష్ణుడికి ఇష్టమైన వెన్న, అటుకులు, పండ్లు, పిండివంటలను నైవేద్యంగా సమర్పిస్తారు.పాఠశాలల్లో మరియు వీధుల్లో 'ఉట్టి కొట్టడం' (దహి హండి) పోటీలను ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తారు. పిల్లలు కృష్ణుడిలా, రాధలా దుస్తులు ధరించి అలరిస్తారు. భగవద్గీత ద్వారా కృష్ణుడు మానవాళికి గొప్ప జీవన సందేశాన్ని ఇచ్చాడు. ఈ



పండుగ మనకు సంతోషాన్ని, ఐక్యతను ఇస్తుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, రజిత, సంజన, ఇందుజ, మంజుల, స్రవంతి, కవిత ,సాయి హర్ష, దీపిక,శివాని, సౌజన్య ,కళ్యాణి,మాలతి,అహల్య, గాయత్రి,గీత రాణి, ప్రవళిక,కావ్య,ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కులాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత, అర్హత కలిగిన వారికి బెస్ట్ అవైలబుల్, ఉన్నత విద్య అమలు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో కమిటీ చైర్పర్సన్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు హాజరయ్యారు.

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల పురోగతి, బాధితులకు అందాల్సిన పరిహారం, కేసుల దర్యాప్తుపై సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,బాధితులకు తక్షణ సహాయం: ఎస్సీ, ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందాల్సిన నష్టపరిహారం, పెన్షన్ , ఇతర సంక్షేమ ఫలాలను ఆలస్యం లేకుండా వెంటనే అందించాలని,రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కేసుల పరిష్కార వేగాన్ని పెంచాలని ,క్షేత్రస్థాయిలో ఎస్సీ, ఎస్టీ వర్గాలు , ఇతర అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా, వారికి ప్రభుత్వం అందిస్తున్న చట్టపరమైన రక్షణలపై అవగాహన సదస్సులు నిర్వహించాలనీ, జిల్లాలో 51% ఎస్సీ ఎస్టీలు ల జనాభా ఉందని జనాభా ప్రాతిపదికన వారికి అందాల్సిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, సబ్సిడీ రుణాలు, కొత్తగా నోటిఫికేషన్లు జారీ చేసిన అంగన్వాడీ పోస్టులు, తదితర విభాగాలలో ఆర్ఓఆర్ రోస్టర్ పాయింట్ కచ్చితంగా అమలు చేయాలని, కార్యాలయాలలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలతో పాటు అన్ని వసతి గృహాలలో కచ్చితంగా పక్కా డైట్ మెనూ పాటించాలని, హాస్టల్ వెల్ఫేర్ అధికారులకు కేటాయించిన వసతి గృహాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు, భూ సమస్యలు, అంబేద్కర్ ఓవర్సీస్ స్టడీ, బెస్ట్ అవైలబుల్ స్కీమ్స్, కార్పొరేట్ ఇంటర్ విద్య తదితర పథకాలలో అర్హులైన వారికి కచ్చితంగా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, జిల్లాలో ప్రజావాణి కార్యక్రమాలలో ప్రత్యేకంగా న్యాయ సేవల కోసం కౌంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా కూడా ఎస్సీ ఎస్టీ, అన్ని వర్గాల ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు, కొత్తగా నియామకమైన కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో అన్ని పరిస్థితులను గమనిస్తూ ఉండాలని ఏమైనా సమస్యలు ఉంటే కమిటీ దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించే విధంగా ముందుకు సాగాలని సూచించారు, అందరూ అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని తెలిపారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ మాట్లాడుతూ వేగవంతమైన నమోదైన కేసుల్లో ఎస్డీపివో/డిఎస్పీ స్థాయి అధికారులు దర్యాప్తును నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, సంబంధిత న్యాయస్థానాల్లో సకాలంలో ఛార్జిషీట్ దాఖలు చేయాలని, నిష్పక్షపాత విచారణ: ప్రతి కేసులోనూ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు చట్టపరంగా తగిన న్యాయం జరిగేలా చూడాలనీ,ముందస్తు చర్యలు: సమస్యాత్మక గ్రామాలు, ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, ప్రతి మాసం జరిగే క్రైమ్ మీటింగ్లో ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీ కేసుల గురించి చర్చించి వేగవంతంగా చర్యలు తీసుకుంటామన్నారు,

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ కె. అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పీడీ పురుషోత్తం, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, కమిటీ సభ్యులు, గుగులోతు కిషన్ నాయక్, పంజా కల్పన, గొల్లపల్లి రజనీకాంత్, పులుసం పుష్పలత, గూగులోత్ దేశీ రామ్ నాయక్, పి.రాజేంద్రప్రసాద్, రజిత, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విష జ్వరాలను అరికట్టేలా చర్యలు చేపట్టాలి...సర్పంచ్ కు వినతి పత్రం ఇస్తున్న (పి వై ఎల్)జిల్లా నాయకులు

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

గంగారం మండలం : ఏజెన్సీ అటవీ ప్రాంతమైన కొడిశలమిట్ట గ్రామపంచాయతీ పరిధిలో విష జ్వరాల ప్రభావాలు రాకుండా అవసరమగు అన్ని చర్యలు చేపట్టాలని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) జిల్లా అధ్యక్షులు కురసం సురేష్ అన్నారు.

పి వై ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు గ్రామ సర్పంచ్ బచ్చల లక్ష్మణరావు ఉప సర్పంచ్ గుంట బుచ్చి రాములు కు ప్రతినిధి బృందంతో వినతిపత్రం నేడు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వర్షాకాలం సీజన్లో దోమల వల్ల మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ సీజనల్ వ్యాధుల భారినపడి అనేకమంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఏజెన్సీ ప్రతి గ్రామంలో దోమల నివారణకు ఫోగింగ్ చేపట్టాలని ఆయన కోరారు.

వ్యాధుల బారిన పడిన ఆదివాసి గిరిజన పేద ప్రజలు ప్రైవేటు హాస్పిటల్స్ లో లక్షలకు లక్షలు ఖర్చు చేయలేక అష్ట కష్టాలు అనుభవిస్తున్నారని అన్నారు.

ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు ముందస్తు తగు సూచనలు చేయాలని సురేష్ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు మోకాళ్ళ శివకుమార్, పూనెం రవికుమార్, చుంచా లక్ష్మి నారాయణ, ఈసారి కృష్ణ, గుంట నరసయ్య గుంట చిరంజీవి, కురసం సురేష్, మోకాళ్ళ కృష్ణ, చింత నర్సయ్య, రమేష్, చింత రఘు, అశోక్, రవి తో




పాటు రైతు సంఘం నాయకులు ఈక బిక్షం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్

శుక్రవారం ,సెప్టెంబర్,04, 2026

www.trinetnews.com

## దార్శనికులైన చంద్రబాబు కు, జగన్ కు మధ్య తేడా అదే. పోలవరం నీటి విడుదలపై జూలకంటి స్పందన.

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026



అసెంబ్లీలో.., పలు వేదికలపై ఆనాడు వైసీపీ నోటిపారుదల మంత్రులు తొడలు చరుచుకుంటూ పేల్చిన డైలాగులు, ప్రగల్భాలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. అనుకున్న సమయానికి ముందుగానే పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి, ఉత్తరాంధ్రకు సాగు, తాగు, పరిశ్రమలకు నీరు విడుదల చేయడం పట్ల కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థత మరోసారి నిరూపితమైందని ఎమ్మెల్యే జూలకంటి గురువారం మీడియాకు తెలిపారు. అధికారంలోకి వచ్చినాటి నంది అక్షర క్రమంలోనే కాదు అభివృద్ధిలోనూ ఏపీని దేశంలోనే ముందు వరసలో చంద్రబాబు నిలపెడుతున్నారని కొనియాడారు. దాదాపు 72 శాతం పనులు పూర్తి చేసిన పోలవరాన్ని ఐదేళ్ల అధికారంలో కేవలం 10 శాతం పనులు కూడా పూర్తి చేయకుండా జగన్నిర్లక్ష్యంవహించారని దుయ్యపట్టారు. రెండేళ్ల పాలనలోనే పోలవరం 89 శాతం పనులను పూర్తి చేసుకుని, ఉత్తరాంధ్రకు ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేయడం ఒక చరిత్ర అని ప్రశంసించారు. తూర్పుగోదావరి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి, విశాఖ పట్నంలోని దాదాపు 4 లక్షల ఎకరాల పచ్చని పొలాలకు గోదరమ్మ ఎర్రటి నీరు ప్రవహింప చేయడంలో దార్శనికులనైనా చంద్రబాబు, సైనికుడైనా నిమ్మల రామానాయుడు కృషి అమోఘమని వివరించారు. రూ.4 వేల 192 కోట్లతో నిర్మించిన ఎడమ కాలువ సాగునీటికే కాకుండా దాదాపు 10 లక్షల మందికి తాగునీరు కూడా అందించడం గొప్పవిషయమన్నారు. బహుళార్థకసాదకప్రాజెక్ట్అయినపోలవరంఎడమకాలువకునీళ్ల అందించడంచూసినప్రజలుదార్శనికులైనచంద్రబాబుకు. విధ్వంసాలతో పునాదులు వేసుకున్న జగన్ అనే దరిద్రుడికి మధ్య ఉన్న తేడా అదేనని విమర్శిస్తున్నారని చెప్పుకొచ్చారు.

## ప్రశాంతపురి తండా లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత.



ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

అత్యవసర వైద్య చికిత్సల సహాయం కోసం లబ్ధిదారులకు పెట్టుకున్న అర్జీలకు స్పందించి, సీఎం సహాయనిధి చెక్కులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు వైద్య ఖర్చుల భారం తగ్గించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ హరినాయక్, ప్రశాంత పురి తండా సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, గొల్లపల్లి సర్పంచ్ ఆనంతుల శ్రీను గౌడ్, ప్రశాంతపురి తండా ఉపసర్పంచ్ బానావత్ జ్యోతి రవి నాయక్ చేతుల మీదుగా ఇస్లావత్ అశ్విని, ఇస్లావత్ బిచ్చు, కేతవత్ శశాంత్ లకు ముఖ్యమంత్రి సహాయని చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాణావత్ రూప్సింగ్, ఇస్లావత్ రంజా, ఇస్లావత్ శ్రీను,ఇస్లావత్ రాజు, ఇస్లావత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా రాయికల్ వాసి

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన డాక్టర్ పడాల తిరుపతి రాష్ట్రస్థాయిలో ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికైనారుఈ నెల 5న జరిగే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంచే పురస్కారం పొందనున్నారు శాతవాహన యూనివర్సిటీలో వృక్షశాస్త్ర విభాగ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ పడాల తిరుపతి ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపిక కావడం పట్ల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సేవా విభాగం కన్వీనర్ చెరుకు మహేశ్వర శర్మ,టి ఆర్ టియుఫ్ రాష్ట్ర కన్వీనర్ముక్కెరశేఖర్రాయికల్మండలం విద్యాధికారి యస్.రాఘవులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొల్లూరి రాజేందర్,ఎద్దండి రమేష్ పుర ప్రముఖులు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఉండి పోలిమ్యాత్ స్కూలు విద్యార్థులు చిన్న చేతులు పెద్ద సాయం..



ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

ఉండిలో మానవత్వంచాటుకున్నాపోలిమ్యాత్ విద్యార్థులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి అండగా నిలిచారు. ఉండి స్థానిక పోలిమ్యాత్ స్కూల్ యాజమాన్యం,విద్యార్థులుగొప్ప మనసు చాటుకున్నారు. తలసేమియాతో బాధపడుతున్న మక్కా మంజుప్రియ అనే చిన్నారికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. మంజుప్రియ ఆపరేషన్ కు సుమారు 50 లక్షలరూపాయలుఖర్చవుతుందనితెలియడంతో,స్కూల్యాజమాన్యంస్పందించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ సిబ్బంది అందరూ స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు. సేకరించిన 25 వేల రూపాయలను గురువారం చిన్నారికుటుంబానికి అందజేశారు. చిన్నారికి ప్రాణంపోసేందుకుపోలిమ్యాత్స్కూల్చేసినఈసహాయంపట్లస్థానికులుఅభినందనలుతెలుపుతున్నారు.

## గౌతమ్ ఉన్నత పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

కోరుట్ల పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణుని జన్మదినం సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుని, గోపికల వేషధారణతో అలరించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గౌతమ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ యం.ఎ. గఫూర్ మాట్లాడుతూ సంప్రదాయాలకు అతీతంగా ఈ పండుగను జరుపుకోవడం జరిగిందని తెలిపారు. కృష్ణుని, గోపికల వేషధారణలో ఆహ్లాదంతో పిల్లలు అందరిని అలరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ యం.ఎ కిజర్, కరస్పాండెంట్ యం.ఎ గఫార్, జాయింట్ సెక్రటరీ యం.ఎ అఫ్రోజ్, ప్రిన్సిపల్ గోపి మారసి,క్రిస్టినా, ఇంచార్జ్ శంకర్, అమ్ తుల్ వదూద్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్షల జీతాలు తీసుకోవడానికే పదవా..? ప్రజల కోసం పోరాడటానికి కాదా కెసిఆర్..?కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి



ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

వెయ్యి రోజులుగా ప్రజల మధ్యకు రాని కేసీఆర్ను ప్రశ్నిస్తే తప్పేంటి ప్రజల ఓట్లతో గెలిచి ప్రజాప్రతినిధిగా కొనసాగుతూ లక్షల రూపాయల జీతాలు తీసుకోవడం కానీ అసెంబ్లీకి హాజరుకాకుండా ప్రజా సమస్యలపై గొంతెత్తకపోవడం ఎంతవరకు సమంజసం.ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధిగా అసెంబ్లీకి వెళ్లి వారి సమస్యలను ప్రస్తావించాలి.ప్రజల మధ్య తిరిగి వారి కష్టాలను తెలుసుకోవాలి.కానీ ప్రజలకు దూరంగా ఉంటూ,అసెంబ్లీకి రాకుండా,ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా చేసే రాజకీయాలకు ప్రజలు ఎలా విలువ ఇవ్వాలి.ప్రజల కోసం పని చేయాల్సిన పదవిలో ఉండి ప్రజలకే దూరంగా ఉంటే ఆ పదవి ఎందుకు లక్షల రూపాయల జీతాలు తీసుకుంటూ బాధ్యతలు నిర్వర్తించకపోవడం తప్పు కాదా.కేసీఆర్ను ప్రశ్నిస్తే తప్పని బీఆర్ఎస్ నేతలు చెప్పడం హాస్యాస్పదము,ప్రజల డబ్బుతో జీతాలు తీసుకునే ప్రజాప్రతినిధిని ప్రజలు ప్రశ్నించే హక్కు ప్రజాస్వామ్యంలో ఉంది.అవసరమైతే ప్రజలకు,పదవికి న్యాయం చేయలేని వారు రాజీనామా చేసి ప్రజల ముందుకు రావాలి,ప్రజల మధ్య ఉండకుండా ప్రజా సమస్యలపై మాట్లాడే ముందు వెయ్యి రోజులుగా ప్రజలకు ఎందుకు దూరంగా ఉన్నారో కేసీఆర్ కానీ బిఆర్ఎస్ నాయకులు ముందుగా సమాధానం చెప్పాలి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిది చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి టౌన్ అధ్యక్షులు పుస్తకాల రాహుల్ యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి గణేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ యోధుడు గీకురు రవీందర్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికరం

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026



తెలంగాణ మలి దశ ఉద్యమ యోధుడు, ప్రజల కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం తృణప్రాయంగా వదులుకున్న సాహసి, చిగురుమామిడి మాజీ సర్పంచ్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గీకురు రవీందర్ గారి ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పలువురు ప్రజాప్రతినిధులు, ఉద్యమ సహచరులు, అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు.ఖర్మభూమిలో ఖాకీ దుస్తులను పక్కనపెట్టి, ప్రజా సేవ కోసం నేరుగా తెలంగాణ ఉద్యమ రణక్షేత్రంలోకి దూకిన నిజమైన ఉద్యమ యోధుడు రవీందర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలి దశ ఉద్యమంలో ఆయన పోరాట స్ఫూర్తి, ధైర్యం ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా ఏమాత్రం గర్వం ప్రదర్శించకుండా ప్రజల మధ్యే ఉంటూ నిరంతరం సేవలందించిన నిస్వార్థ ప్రజాప్రతినిధిగా ఆయన గుర్తింపు పొందారు. చిగురుమామిడి సర్పంచ్గా, జెడ్పీటీసీ సభ్యుడిగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు.

పల్లె ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన అచ్చమైన నాయకుడు నేడు మన మధ్య లేకపోవడం చిగురుమామిడి గడ్డకు, తెలంగాణ ఉద్యమ సహచరులకు ఎప్పటికీ తీరని లోటని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. గీకురు రవీందర్ గారి ఆశయాలు, ప్రజలకోసంఆయనచేసినపోరాటాలు,అందించినసేవలుఎన్నటికీచిరస్మరణీయంగానిలిచిపోతాయని పేర్కొన్నారు.

గీకురు రవీందర్ గారి పవిత్ర ఆత్మకుశాంతిచేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినితెలియజేస్తున్నామనిపలువురు నాయకులు, ఉద్యమకారులు తెలిపారు.

## వేదం పాఠశాల, లోకేశ్వరం లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.





ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

శ్రీకృష్ణుడి బాల్య లీలలు, గోపికా వేషధారణలతో విద్యార్థులు అలరించారు. కృష్ణుని వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ఆవరణలో భక్తి, ఆనందోత్సాహాల మధ్య వేడుకలు కన్నుల పండువగా జరిగాయి.విద్యార్థులకు శ్రీకృష్ణుడి జీవిత సందేశాలు, ధర్మం, సత్యం, ప్రేమ, మానవతా విలువల గురించి ఉపాధ్యాయులు వివరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాడిగే రమేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు ఓసీడీ ప్రొసీడింగ్ పత్రాలఅందజేత



ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు గురువారం ఓసీడీ ప్రొసీడింగ్ పత్రాలను ఎల్లారెడ్డిపేట మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎనుగందుల నరసింహులు కలిసి అందజేశారు. వివిధ గ్రామాల లబ్ధిదారులకు ఆయా గ్రామాల సర్పంచులు ఓసీడీ ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య ఏం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి హౌసింగ్ ఏఈ చైతన్య , పంచాయతీ కార్యదర్శి కృష్ణ యాదవ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెన్ని బాబు పాల్గొన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న గృహ నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి టూ వెల్జాల్ బస్సు సర్వీస్ను పునరుద్ధరించాలని డిపో మేనేజర్కు బిసి వెల్ఫేర్ అసోసియేషన్ వినతి



ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

కల్వకుర్తి నుండి బొమ్మరాజుపల్లి మీదుగా వెల్జాల్ వరకు గతంలో నడిచిన పాత బస్సు సర్వీస్ను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ బిసి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బస్ డిపో మేనేజర్ (ఐవీ) షాలిని ని మర్యాదపూర్వకంగా కలిసివినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిసి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ మాట్లాడుతూ గతంలో ఈ మార్గంలో బస్సు సర్వీస్ నిరంతరం నడవడం వల్ల బొమ్మరాజుపల్లి,వెల్జాల్ మరియు పరిసర గ్రామాల ప్రజలకు,విద్యార్థులకు,నిత్య ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉండేదని తెలిపారు. అయితే కొన్ని కారణాల వల్ల ఈ సర్వీస్ నిలిచిపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సౌకర్యార్థం ఈ పాత బస్సు సర్వీస్ను పునరుద్ధరించి గ్రామీణ ప్రాంత ప్రయాణికులకు రవాణా ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. దీనిపై డీఎం షాలిని సానుకూలంగా స్పందిస్తూ సమస్యను పరిశీలించి త్వరలోనే బస్సు సర్వీస్ను పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠతో పాటు బిసి నాయకులు అజయ్ కౌండిన్య,ఎస్. ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు కాంగ్రెస్ చేసిన మోసాలపై బీఆర్ఎస్ పోరుబాట






ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

కాంగ్రెస్ గద్దెనెక్కి 1000 రోజులైనా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని రాయికల్ మున్సిపాలిటీ లో భారీ ఎత్తున రైతులు, కార్యకర్తలతో కలిసి గాంధీ విగ్రహం నుండి నడికుడ పాత బస్టాండ్ వరకు పాదయాత్ర చేసిన మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి,

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్స్ అనిల్, రాకేష్ పాల్గొన్నారు

## ఎల్లారెడ్డిపేట నూతన తహసీల్దార్గా ఆడెపు దివ్యజ్యోతి బాధ్యతల స్వీకరణ

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల నూతన తహసీల్దార్గా ఆడెపు దివ్యజ్యోతి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తహసీల్దార్కు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని దివ్యజ్యోతి తెలిపారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, భూ సంబంధిత సమస్యలు, ధరణి/భూ భారతి తదితర రెవెన్యూ అంశాలపై ప్రజలకు సత్వర సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో ఆమె సమావేశమై మండలంలోని రెవెన్యూ అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.

## మండల స్థాయి క్రీడలకు సునీల్ కుమార్ కి ఆహ్వానం

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026



వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలోని మండల స్థాయి క్రీడా పోటీలు ఈనెల 9,తేదీ నుండి11 /09/2026 వరకు జరగనున్నాయి ఈ క్రీడలకు బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారికి ఆహ్వానించనున్న పడగల్ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు.ఈ క్రీడాలలో వేల్పూర్ మండలం పరిధిలోని వివిధ గ్రామాలు పాల్గొంటారని తెలిపారు. గ్రామీణ యువతకు ఈ క్రీడల ద్వారా ఎంతో స్ఫూర్తినిస్తుంది. గ్రామీణ క్రీడలు కోకో, కబడ్డీ, వాలీబాల్ పలు రకాల క్రీడలు ఈ మండల స్థాయి క్రీడలలో ప్రతిభను వెలికితీస్తుంది.

## తాటి పెల్లిలో యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పనులు శేరావేగంగా జరుగుతున్నాయని- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయగా జగిత్యాల నియోజకవర్గం లో తాటిపల్లి శివారులో 25 ఎకరాల్లో ఎర్పాటు చేయనున్న యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి అని అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గురువారం నాడు సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి సౌకర్యాలను ఒకే ప్రాంగణంలో అందించడం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. 2500 మంది విద్యార్థులకు ఆధునిక విద్యా సదుపాయాలు ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర విద్యహాస్టల్, భోజనం వంటి వసతి సౌకర్యాలుప్రభుత్వంకల్పించబోతుంది అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తుంది అని అన్నారు.అధికారులు సైట్ ఇంజనీర్ లతో మాట్లాడి క్రీడా మైదానం,పాఠశాల బ్లాక్,వసతి గృహాలు నిర్మాణ స్థలాన్ని,సంబంధిత మ్యాప్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ నారాయణ రెడ్డి, సర్పంచ్లు బొలిశెట్టి గంగారెడ్డి, కట్ట రాజేందర్మాజీఏఎంసీచైర్మెన్నక్కలరవీందర్రెడ్డి,సదానందం,నలువలసురేష్,దాసరిసతీష్,లింగారెడ్డి,గడ్డంగంగారెడ్డి లక్ష్మణ్, శ్రీనివాస్ , మహబూబ్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు .

## సీతారామ జలాలతో చెరువులు నింపాలి మంత్రి పొంగులేటికి సీపీఎం వినతి

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

సీతారామ ప్రాజెక్టు నీటిని సింగభూపాలెం ప్రాజెక్టుతో పాటు మండలంలోని అన్ని చెరువులకు అనుసంధానం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి మెమోరాండం అందజేశారు. సింగభూపాలెం ప్రాజెక్టు కింద సాగవుతున్న వేలాది ఎకరాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ కోరారు. కార్యక్రమంలో చింతలపూడి శ్రావణి, చింతలపూడి సాయి, బచ్చలకూర శ్రీనివాస్, గండమాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మెమోరాండం అందిస్తున్న సుజాతనగర్ సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్

## సెప్టెంబర్ 6న చలో మార్కాపురం.. రాజ్యాంగ పరిరక్షణ సభకు భారీగా తరలిరండి -తుల్లిబిల్లి అశోక్ బాబు




ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

మాలల జేఏసీ, మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6న మార్కాపురం పట్టణంలో నిర్వహించనున్న “రాజ్యాంగ పరిరక్షణ సభ”ను విజయవంతం చేయడానికి ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ మాల సోదరులు, ఉద్యోగులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో మార్కాపురానికి తరలివచ్చి సభను విజయవంతంచేయాలనిపిలుపునిచ్చారు.సింగరాయకొండలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం, కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో అశోక్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడేందుకు నిర్వహిస్తున్న ఈ సభకు ఉద్యోగులు, మహిళలు, యువతతో పాటు రాజ్యాంగ పరిరక్షణను కోరుకునే ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా మాలల జేఏసీ ఉపాధ్యక్షులు పులకర కృష్ణయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 6న జరిగే బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ జడ్జి, ప్రముఖ న్యాయవాది జడ శ్రావణ్ కుమార్, రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షులు, ప్రముఖ గాయకులు, రచయిత రేంజర్ల రాజేష్, రాష్ట్ర మాలల జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్నవరపు కిషోర్, మాలల జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పందు అశోక్, రాష్ట్ర మాలల జేఏసీ గౌరవ అధ్యక్షులుయామలసుదర్శన్తదితరులుహాజరుకానున్నారని తెలిపారు.కార్యక్రమంలో దామవరపు రాంబాబు, బాల నారాయణ, శాంతరాజు, టీ. క్రాంతికుమార్, శ్రీను తదితర మాల జేఏసీ, దళిత నాయకులు పాల్గొన్నారు

## గంగారం మండలంలో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల ప్రజా పాలన సంబరాలు

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026



**గంగారం మండలం :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల ప్రజా పాలన సంబరాలు కేక్ కట్ చేసిన... కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు ముడిగ వీరభద్ర పోతయ్య..

మాజీ యూత్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జెజ్జరి రామ, మడగూడ సర్పంచ్ ఈసం సురేష్.. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జనగం స్వామి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గిరిగాని ప్రవీణ్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మెంతిని సురేష్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బూర్క శ్రీరాములు, హర్షిక వీరస్వామి బుర్కా యాదగిరి మరియు మహిళా నాయకులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రిజర్వేషన్లలో బీసీలకు అవకాశాలు కల్పించేలా స్పష్టమైన జీవోలు జారీ చేయాలి: పీవీ కృష్ణారావు






ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

మార్కాపురం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ ఓబీసీ మోర్చా, భారతీయ జనతా యువమోర్చా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మార్కాపురం జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారావు మాట్లాడుతూ బీసీలు ఆర్థికంగా,రాజకీయంగాఅభివృద్ధిచెందాల్సినఅవసరం ఉందన్నారు.ప్రభుత్వాలు బీసీలకు కల్పిస్తున్న రిజర్వేషన్లలో బీసీలకే రాజకీయ అవకాశాలు దక్కే విధంగా స్పష్టమైన నిబంధనలు, ఖచ్చితమైన జీవోలు జారీ చేయాలని పీవీ కృష్ణారావు కోరారు. ప్రస్తుత విధానాల కారణంగా బీసీలు నష్టపోతున్న పరిస్థితులను గమనించి, బీసీలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు.బీసీల అభ్యున్నతికి కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం విశ్వకర్మ యోజన వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. విశ్వకర్మ యోజన ద్వారా సాంప్రదాయ వృత్తులపై ఆధారపడిన వారికి ప్రోత్సాహం అందిస్తూ, భారీగా నిధులు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు.బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పీవీ కృష్ణారావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, మండల శివప్రసాద్, జెక్కి కరుణాకర్, రాజా శ్రీకాంత్, మల్లెల గేమ్స్ తదితర బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లపెల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తలతో భారీ ఎత్తున రైతుల పాదయాత్ర లో ఎడ్ల బండిపై ప్రసంగించారు మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

కాంగ్రెస్ గద్దెనెక్కి 1000 రోజులైనా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రము లో భారీ ఎత్తున రైతులు, కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి ఎడ్లబండి పై ముస్కు శ్యాం సుందర్ గార్డెన్ వరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేరుకున్నారు

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత డిసిఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి మరియు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఈ సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ 1000 రోజుల అభివృద్ధి ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను తనకు పంపడం కాకుండా, అల్లూరి లక్ష్మణ్ కుమార్ ముందుగా తన స్వంత పరిపాలనను ప్రజలు ఏమనుకుంటున్నారో చెక్ చేసుకోవాలని విమర్శించారు.కేసీఆర్ చేసిన అప్పుల గురించి పార్లమెంట్‌లో నాటి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇచ్చిన గణాంకాలను గుర్తుచేశారు. మొత్తం అప్పు రూ. 3,90,000 కోట్లు కాగా, అందులో రూ. 72,000 కోట్లు ఉమ్మడి రాష్ట్రం నుంచి వచ్చిన అప్పులని వివరించారు.ఉమ్మడి రాష్ట్ర అప్పులు మినహాయిస్తే కెసిఆర్ చేసింది 2,00,000 కోట్ల పైచిలుకు మాత్రమేనని వివరించారు.ప్రస్తుత ప్రభుత్వ అప్పులు: ప్రస్తుత ప్రభుత్వం మూడేళ్ల పూర్తి కాకుండానే 3,50,000 కోట్ల అప్పులు చేసిందని, కానీ ఎక్కడా ఏ అభివృద్ధి లేదా నిర్మాణం కనిపించడం లేదని ప్రశ్నించారు.కేసీఆర్ హయాంలో చేసిన అప్పులు కాళేశ్వరం ప్రాజెక్టు, 40 లక్షల ఎకరాలకు నీరు, గురుకుల పాఠశాలలు, మెడికల్ కాలేజీలు, కలెక్టరేట్లు, పోలీస్ కమిషనరేట్లు, బస్తీ దవాఖానాలు వంటి ఆస్తుల సృష్టికే వినియోగించారని గుర్తుచేశారు. రైతు బంధు, రైతు బీమా, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఉచిత ప్రసవాలు మరియు కేసీఆర్ కిట్లు వంటి పథకాల అమలులో ప్రస్తుత ప్రభుత్వం



విఫలమైందని ఆరోపించారు.రోళ్లవాగు ప్రాజెక్టు 95% పూర్తయినా గేట్లు పెట్టకపోవడం, అక్కపల్లి చెరువు, యశ్వంతరావుపేట చెరువు, దొంతాపూర్ రోడ్డు, మాతా శిశు ఆసుపత్రిలో సిబ్బంది లేకపోవడం మరియు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.అక్కపెల్లి చెరువు అభివృద్ధికి 72 కోట్లు, దొంతాపూర్ రోడ్డుకు 32 కోట్లు, క్యాంప్ ఆఫీస్ రోడ్డుకు 16 కోట్లు కేటాయించామని చెప్పారు.మ్యాదరి గండి మాటు పనులకు 6 కోట్లతో టెండర్లయినా పనులు ప్రారంభించలేదన్నారు.యశ్వంతరావుపేట చెరువు పూడికతీతమరియుఅభివృద్ధికి5కోట్లుతెచ్చినాపనులు మొదలుకాలేదన్నారు.కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులపై విమర్శలకు సమాధానంగా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ అప్పు 3,90,000 కోట్లు అని, అందులో ఉమ్మడి రాష్ట్రం నుంచి వచ్చిన 72,000 కోట్ల అప్పు కూడా కలిసి ఉందన్నారు.కేసీఆర్ చేసిన అప్పులు సొంతానికి కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు (40 లక్షల ఎకరాలకు నీరు), గురుకుల పాఠశాలలు, జిల్లాల వారీగా మెడికల్ కాలేజీలు, కలెక్టరేట్లు, పోలీస్ కమిషనరేట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి వెచ్చించారని గుర్తుచేశారు.

ప్రస్తుత ప్రభుత్వం చేసిన 3.5 లక్షల కోట్ల అప్పులతో ఎలాంటి ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు చేపట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా, పెన్షన్ల పెంపు, 2,500 మహిళా సహాయం వంటి హామీలు నెరవేర్చలేదని విమర్శించారు.

లింక్ కెనాల్ (D83B/11): మేడారం రిజర్వాయర్ నుండి 14 గ్రామాలకు సాగునీరు అందించే లింక్ కెనాల్ పనులను రూ. 12 కోట్లతో పూర్తి చేశామని తెలిపారు.రోళ్ళవాగు ప్రాజెక్టు ధర్మపురి, సారంగాపూర్ మండలాలకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టు పనులు 95% పూర్తయినా, కేవలం గేట్లు పెట్టడంలో అలసత్వం వహిస్తున్నారనిమండిపడ్డారు.రాయపట్నం, ముత్తురూరు, రాజారం-ధమ్మన్నపేట లిఫ్ట్ ఇరిగేషన్ పనుల నిర్వహణ సరిగా లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

కేసీఆర్ పాలనలో దివ్యాంగుల బడ్జెట్‌ను 5 కోట్ల నుండి 65 కోట్లకు పెంచి ల్యాప్‌టాప్‌లు, త్రీ-వీలర్ వాహనాలు, బ్యాటరీ సైకిళ్లు అందించామని, ప్రస్తుతం ఆ సంక్షేమం నిలిచిపోయిందని అన్నారు.

‘రైతు బంధు‘ ద్వారా ఏడాదికి 10,000 ఆర్థిక సాయాన్ని 80 లక్షల మంది రైతులకు ఒకే రోజు ఉదయం నుండి సాయంత్రం లోపు అందించిన ఘనత KCR ది అన్నారు‘రైతు బీమా‘ కోసం ప్రభుత్వం ఏడాదికి 1,500 కోట్లు ప్రీమియం చెల్లించి రైతు కుటుంబాలకు రక్షణగా నిలిచిందన్నారు.రైతు భరోసా, దళితబంధు, పెన్షన్ల పెంపు (2,000 నుండి 4,000), మహిళలకు 2,500 సాయం, కళ్యాణలక్ష్మిలో తులం బంగారం వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు.గతంలో దివ్యాంగుల సంక్షేమ బడ్జెట్ ను 5 కోట్ల నుండి 65 కోట్లకు పెంచి స్కూటర్లు, లాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్లు, బ్యాటరీ సైకిళ్లు అందించామని, ఇప్పుడు ఒక్క బ్యాటరీ సైకిల్ కూడా ఇచ్చే పరిస్థితి లేదని విమర్శించారు.

మొత్తంగా, కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని, ప్రస్తుత ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎత్తిచూపారు

## నా పట్టు - నా అభిమానం“ పట్టు పరిశ్రమ సమస్యలపై శాస్త్రవేత్తలురైతుల పరస్పర చర్చా కార్యక్రమం

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026:-

పాములపాడుమండలంలోని, లింగాల, భానుముక్కల గ్రామాలలో “నా పట్టు- నా అభిమానం“పట్టు పరిశ్రమ సమస్యలపై శాస్త్రవేత్తలు రైతుల పరస్పర చర్చా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

హోసూరు ఈఎస్ఎస్ పిసి బి.ఆర్ శాస్త్రవేత్తడాక్టర్ అర్చన, ఆత్మకూరు పట్టు పరిశ్రమ శాఖ సహాయ సంచాలకులు డిఎస్ఓ కే.నాగేష్ లు మాట్లాడుతూ నంద్యాల సహజ వ్యవసాయ పద్ధతులను ప్రగతిశీల రైతు రామేశ్వర్ రెడ్డి, నాగంపల్లి పట్టు రైతులు అనుసరిస్తున్నారని అన్నారు. ఎంఆర్ఎంఏ- 2.0 కార్యక్రమంలో భాగంగా పట్టు పరిశ్రమలో రైతులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలను తెలుసుకొని, వాటికి ఆచరణాత్మక సాంకేతిక పరిష్కారాలను సూచిస్తూ, శాస్త్రీయ మరియు సుస్థిర పట్టు పరిశ్రమను ప్రోత్సహించేందుకు శాస్త్రవేత్తలురైతుల పరస్పర చర్చా కార్యక్రమం నిర్వహించబడింది. ముఖ్యాంశాలు పట్టు పరిశ్రమ యొక్క ప్రాధాన్యత, విస్తరణకు ఉన్న అవకాశాలు, అభివృద్ధి పథకాలు మరియు ప్రభుత్వ సహాయంపై రైతులకు అవగాహన కల్పించి, ఉత్పాదకత మరియు ఆదాయాన్ని పెంచేందుకు మెరుగైన సాంకేతిక పద్ధతులను అవలంబించాలని సూచించారు. పట్టు పరిశ్రమ మరియు అనుబంధ కార్యకలాపాల ద్వారా ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై చర్చించి, గ్రామీణ యువత మరియు రైతులకు పట్టు పరిశ్రమ ద్వారా స్థిరమైన జీవనోపాధి మరియు ఆదాయ అవకాశాలు ఉన్నాయని వివరించారు. పొరుగు వ్యవసాయ



క్షేత్రాల్లో డ్రోన్ల ద్వారా పురుగుమందుల పిచికారీ చేయడం వల్ల ఏర్పడే పురుగుమందుల డ్రిఫ్ట్ మరియు దాని ప్రభావం మల్బరీ సాగు, పట్టుపురుగుల పెంపకంపై చర్చించారు. పురుగుమందుల పిచికారీ సమయంలో పొరుగు రైతులతో సమన్వయం చేసుకోవాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నీటి కొరత, కూలీల కొరత, నాన్-స్పిన్నింగ్ సమస్య మరియు నాణ్యమైన డిఎఫ్ఎల్ ల లభ్యత వంటి ప్రధాన క్షేత్రస్థాయి సమస్యలను రైతులతో చర్చించి, వాటికి ఆచరణాత్మక సాంకేతిక పరిష్కారాలను సూచించారు. నాన్-స్పిన్నింగ్ సమస్యల కారణంగా పట్టు పరిశ్రమను నిలిపివేసిన రైతులు మెరుగైన నిర్వహణ పద్ధతులు మరియు సాంకేతిక సహాయంతో తిరిగి పట్టు పరిశ్రమను ప్రారంభించాలని ప్రోత్సహించారు. నాగంపల్లికి చెందిన సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తున్న ప్రగతిశీల రైతు రామేశ్వర్ రెడ్డి తన అనుభవాలను రైతులతో పంచుకున్నారు. సేంద్రియ మరియుపర్యావరణహితపద్ధతులనుఅవలంబించడం, విచక్షణారహితంగాపురుగుమందుల వినియోగాన్ని



తగ్గించడం మరియు నేల సారాన్ని పరిరక్షించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సహజ వ్యవసాయ పద్ధతుల్లో పండ్ల దిగుబడినిచ్చే మల్బరీ రకాలను సాగు చేయడంపై కూడా ఆసక్తి వ్యక్తం చేశారు. పొరుగు రైతులు సమన్వయంతో పురుగుమందుల పిచికారీ నిర్వహించడం, మల్బరీ సాగు మరియు పట్టుపురుగుల పెంపకాన్ని సమిష్టిగా చేపట్టడం ద్వారా పురుగుమందుల డ్రిఫ్ట్ ప్రభావాన్ని తగ్గించడంతో పాటు, ఈ ప్రాంతంలో పట్టు పరిశ్రమను పునరుద్ధరించి విస్తరించేందుకు క్లస్టర్ విధానాన్ని అవలంబించే అవకాశంపై చర్చించారు. రైతులు తమ క్షేత్రస్థాయి సమస్యలను స్వేచ్ఛగా పంచుకోగా, వ్యాధుల నివారణ మరియు నియంత్రణ, రేరింగ్ హౌస్ పరిశుభ్రత, పురుగుమందుల ప్రభావం నుంచి రక్షణ మరియు సుస్థిర పట్టు పరిశ్రమకు సంబంధించిన సాంకేతిక సూచనలు అందించారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిది చెక్కులు మరియు ఎల్ఓసి పత్రాలను అందచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మరియు ఎల్ఓసీ పత్రాలను ఆయా మండలాల ముఖ్య నాయకుల సమక్షంలో అందజేశారు.

అనంతరం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగర్‌కర్నూల్‌కు చెందిన శేఖర్‌రెడ్డిని ఎమ్మెల్యే పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన అన్ని వైద్య సహాయాలు అందించాలని వైద్యులను సూచించారు. ఎమ్మెల్యే తో పాటు ఆయన సోదరులు వెంకట రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తలకొండపల్లి మండల విద్యాధికారి చంప్లా నాయక్ అందించిన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే స్వీకరించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు



ఎమ్మెల్యే ని కలిసి డీఎస్సీ నోటిఫికేషన్‌కు సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి,విద్యార్థులకు అనుకూలంగా నిర్ణయం తీసుకునేలా సహకరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.విద్యార్థుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి,సాధ్యమైనంత మేరకు పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.





# అలరించిన చిన్నికృష్ణులు

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026



నియోజకవర్గంలోని సిద్ధిక్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో గురువారం నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల రూపాల్లో ముస్తాబై కృష్ణుడి జీవిత విశేషాలు, భగవద్గీత సందేశంపై నిర్వహించిన నృత్య, గీత ప్రదర్శనలతో మెప్పించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రశంసించగా, శ్రీకృష్ణుడి జీవన విధానం విద్యార్థులకు మార్గదర్శకమని ప్రధానోపాధ్యాయురాలు ఎస్. బాలమణి పేర్కొన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థుల భాగస్వామ్యంతో ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.

# ఎండీ బందగీ మృతి చాలా బాధాకరం. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్.



ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన సీపీఐ నాయకులు ఎండీ మైనోద్దీన్ కుమారుడు ఎండీ.బందగీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాదకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ అన్నారు.గురువారం కందుకూరు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎండీ బందగీ మృతదేహానికి కేతావత్ బీల్యా నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.అనుకోని రీతిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడిని కోల్పోవడం ఎంతో విషాదకరమని అన్నారు. బందగీ మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.బందగీ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని కేతావత్ బీల్యా నాయక్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సూరి ,హరి నాయక్, జైపాల్ నాయక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# సంగాయపల్లి బోనాల మహోత్సవంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంగాయపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి,మైసమ్మ తల్లి బోనాలు గ్రామ పెద్దల,యువకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క బోనాల కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పోచమ్మ, మైసమ్మ అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలందరూఎల్లవేళలాసిరిసంపదలతో,సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవాళ్లను వేడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్,వార్డు సభ్యులు పెరుమాళ్ల నరేష్,పబ్బ రమేష్,మాజీ వార్డు సభ్యులు వేదం ఉదయ శంకర్,అనురాధ తిరుపతయ్య,గ్రామ పెద్దలు,యువ నాయకులు పబ్బ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.





# పాములపాడులో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి:-ఎస్ఐ పి.తిరుపాలు



ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026



పాములపాడు మండల కేంద్రంలోని, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ పి.తిరుపాలు ఆధ్వర్యంలో
ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఏపీ పోలీస్ శాఖ జారీ చేసిన ముఖ్యమైన మార్గదర్శకాలు, కొత్త నిబంధనలు ఇక్కడ ఉన్నాయి

1. ఆన్‌లైన్ సింగిల్ విండో అనుమతులు (గణేష్ పోర్టల్)మండపాల ఏర్పాటుకు, ఊరేగింపులకు అనుమతి తప్పనిసరి.దీని కోసం పోలీసులు అనే ప్రత్యేక ఈ-పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చారు.నిర్వాహకులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఉచితంగా ఒకే చోట విద్యుత్, అగ్నిమాపక, మున్సిపల్ శాఖల అనుమతులు పొందవచ్చు.విజయవంతంగా దరఖాస్తు పూర్తి చేసిన తర్వాత క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ అనుమతి పత్రం లభిస్తుంది.
2. శాంతి కమిటీ (పీస్ మీటింగ్) సమావేశాల ముఖ్య ఉద్దేశాలుమత సామరస్యం: అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా, ఎటువంటి గొడవలకు తావులేకుండా పండుగను జరుపుకునేలా స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీలతో పోలీసులు చర్చిస్తున్నారు.సమన్వయం: పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్ల మరమ్మతులు, నిరంతర విద్యుత్, తాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తారు.
3. నిర్వాహకులకు పోలీసుల కీలక సూచనలుకమిటీ నమోదు: ప్రతి మండపానికి కనీసం ఐదు మంది సభ్యులతో కూడిన కమిటీ ఉండాలి. వారి గుర్తింపు కార్డుల వివరాలను లోకల్ పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలి.రక్షణ చర్యలు: రాత్రి వేళల్లో మండపాల వద్ద కచ్చితంగా స్వచ్ఛంద సేవకులు (వాలంటీర్లు) కాపలా ఉండాలి. మండపంలో ఇసుక, నీరు వంటి ప్రాథమిక అగ్నిమాపక వస్తువులు ఉంచాలి.

4)శబ్ద కాలుష్యం వలన డీజేలు అనుమతించడం లేదు సమయం దాటిన తర్వాత మరియు పరిమితికి మించి పెద్ద శబ్దాలతో డీజేలు పెట్టకూడదు.విద్యుత్ లైన్లు: విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వైరింగ్ జాగ్రత్తగా చూసుకోవాలి. విగ్రహాల రవాణా, ఊరేగింపు సమయంలో పైనున్న కరెంట్ తీగలను గమనిస్తూ సాగాలి.ట్రాఫిక్ & రూట్ మ్యాప్: నిమజ్జన ఊరేగింపులు (శోభాయాత్ర) జరిపే మార్గాలను ముందే పోలీసులకు తెలపాలి. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా పోలీసులు సూచించిన సమయ పాలన పాటించాలి.

5)పర్యావరణ పరిరక్షణ: జలాశయాలు కలుషితం కాకుండా ఉండేందుకు వీలైనంత వరకు రసాయన రంగులు లేని, పర్యావరణహిత మట్టి గణపతులను ప్రతిష్టించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.మీరు మీ ప్రాంతంలో గణేష్ మండపం ఏర్పాటు చేయాలనుకుంటే వెంటనే అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ అనుమతి తీసుకోగలరు.మీకు మీ నిర్దిష్ట జిల్లా లేదా పోలీస్ స్టేషన్ పరిధిలోని నియమ నిబంధనలు పాటించాలి.ఈ కార్యక్రమం లో మైనార్టీ మత పెద్దలు, బీజేపీ మండల అధ్యక్షులు రాయపాటి మురళి మోహన్,భావన రాము, సిబ్బంది రవేశ్వర్ యాదవ్, రాము నాయక్, పవన్ కుమార్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు

# శ్రీ వివేకానంద హైస్కూల్‌లోఘనంగాశ్రీకృష్ణాష్టమివేడుకలు:- ఆర్ఎస్ఆర్.గోపాల్ (కరస్పాండెంట్)

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

పాములపాడు మండలంలోని: శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని పాములపాడులోని, శ్రీ వివేకానంద హైస్కూల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు చిన్నికృష్ణుడు, రాధాదేవి వేషధారణల్లో ముస్తాబై తమ అద్భుతమైన అభినయంతో అందరినీ ఆకట్టుకున్నారు.
శ్రీకృష్ణుడి బాల్య లీలలను ప్రతిబింబించేలా విద్యార్థులు ధరించిన సంప్రదాయ వేషధారణలు, అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నికృష్ణులుగా ముస్తాబైన విద్యార్థులు వేణువు, నెమలి పింఛం, కిరీటం వంటి అలంకరణలతో ఎంతో అందంగా కనిపించారు. రాధాకృష్ణుల వేషధారణలో విద్యార్థులు ప్రదర్శించిన అభినయం కార్యక్రమానికి ప్రత్యేక శోభనుతీసుకొచ్చింది.ఈకార్యక్రమాన్నివిజయవంతంగా నిర్వహించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ఎంతో శ్రద్ధగా సిద్ధం చేశారు. వేషధారణ, అలంకరణ, అభినయం తదితర అంశాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేకంగా మార్గనిర్దేశం చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణం చిన్నికృష్ణుల సందడితో, భక్తి భావంతో కళకళలాడింది.ఈ సందర్భంగా శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్.గోపాల్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు



పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు, వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, కళాత్మక ప్రతిభను పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.విద్యార్థుల అద్భుతమైన వేషధారణలు, అభినయం, ఉత్సాహభరితమైన ప్రదర్శనలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బందిని విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీకృష్ణాష్టమి వేడుకలు పాఠశాలలో ఆధ్యాత్మికతతో పాటు ఆనందోత్సాహాలను నింపాయి.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్, శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ కల్చరల్ ఇంచార్జ్ షాజహాన్, పాఠశాల డైరెక్టర్ దేవిక, అడ్మినిస్ట్రేటర్ బాలకృష్ణమ్మ, సాంస్కృతిక విభాగం ఉపాధ్యాయులుమల్లిక, గాయత్రి,





మైత్రి, ప్రియ, అకడమిక్ ఉపాధ్యాయులు సురేంద్ర, జయలక్ష్మి, స్రవంతి, శంకరి భాయి, శ్రీలక్ష్మి, రాణి, పుష్ప, చంద్రకళ,భాను,దీపిక, హబీబుల్లా, తిరుమలేష్, కలీమున్నీసా, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు

# బాల్య వివాహాల నివారణ,మహిళా మరియు దివ్యాంగుల సాధికారతపై అవగాహన

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం మరియు చైల్డ్ హెల్ప్‌లైన్ సమన్వయంతో బయ్యారం మండలం కొత్తగూడ గ్రామంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది చెన్న మల్లా రెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ రాజ్ కృష్ణ మాట్లాడుతూ..బాల్య వివాహాల నిర్మూలన పై విస్తృత అవగాహన కల్పించారు. సమాజంలో బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును చిదిమేస్తున్నాయని, బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండకుండా పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. బాల్య వివాహాలు నిర్వహించినవారు, సహకరించినవారు మరియు ప్రోత్సహించిన వారందరికి ఎదురయ్యే చట్టపరమైన శిక్షలు, జరిమానాల గురించి వివరించారు.అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ కళ్యాణి



మాట్లాడుతూ..గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098 లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ మహేశ్వరి మాట్లాడుతూ మహిళల కోసం, దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా దివ్యాంగులకు ఉపాధిఅవకాశాలు మెరుగుపరిచేందుకు ఉద్దేశించినదివ్యాంగజన్ కౌశల్ వికాస్ (నైపుణ్యాభివృద్ధి శిక్షణ) మరియు దివ్యాంగజన్ రోజ్‌గార్ సేతు పోర్టల్ ప్రాముఖ్యతను వివరించారు. దివ్యాంగులు తమలోని ప్రతిభను వెలికితీసి, నైపుణ్య శిక్షణ ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిరుద్యోగ దివ్యాంగులకు ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాల్లో తగిన ఉపాధి అవకాశాలను కల్పించడంలో 'రోజ్‌గార్ సేతు' ఒక వారధిలా ఉపయోగపడుతుందని తెలిపారు. దివ్యాంగులు, మహిళలు మరియు నిస్సహాయులకు న్యాయపరమైనసహాయంఅవసరమైతేజిల్లాన్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది లింగ సమానత్వ నిపుణురాలు నలమస అరుణ, చైల్డ్ హెల్ప్‌లైన్ అధికారులు, గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు

# కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోగురువారం ఉదయం ఏడు గంటలకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశమునకు అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా. ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ గౌరవనీయులు ఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ. మహబూబాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియం కేంద్రంగా చేసుకొని ఏర్పాటు చేసిన కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన మహోత్సవం నిర్వహించడం చాలా అభినందనీయమని, దాతల సహకారంతో సుమారుగా 100 మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతలు చూసుకోవడం వలన భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందని అన్నారు. భూమిపై 33% ఉండాల్సిన అడవులు రోజురోజుకు జరిగిపోవడం వలన ప్రకృతిలో అనేక విలయాలు సంభవిస్తున్నాయని,అధిక ఉష్ణోగ్రతలు ఏర్పడడం వలన హిమానీనదాలు కరిగిపోవడం తద్వారా జలప్రళయాలు ఏర్పడుతున్నావని, దానికి ఉదాహరణ నేపాల్ దేశంలో జరిగిన వరదల వలన కలిగిన



ఇబ్బందులను చూడవచ్చున్నారు. అందువలన భూమిపై అవకాశం ఉన్న ప్రతి చోట (ఇంటిలో, బయట) ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటిని బ్రతికించుకోవాలని అన్నారు. ఆత్మీయ అతిథులుగా పాల్గొన్న స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కాటా భాస్కర్ మాట్లాడుతూ.... ఈమధ్య కాలంలో ఎల్ నినో వలన కరువులు ఏర్పడడానికి అడవులు లేకపోవడమే కారణమని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడానికి కృషి చేయాలని అన్నారు.

గురువారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి సుమారుగా 100 మొక్కలను అందించిన గుండంరాజు పల్లి సర్పంచ్ గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ.ఈ స్టేడియం లో వాకింగ్ చేయడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఇక్కడ అన్ని వయసులవారు చాలా ఆనందంగా వాకింగ్ చేయవచ్చని అన్నారు. ఇక్కడ మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించిన వాళ్ళము అవుతామని అన్నారు. కాళోజీ వాకర్స్ అసోసియేషన్ పర్యావరణ పరిరక్షణ ద్యేయంగా పనిచేస్తుందని అన్నారు. మహబూబాబాద్ ఎంపీడీవో రఘుపతి రెడ్డి మాట్లాడుతూ ఈ స్టేడియంలో ఇంకను అదనంగా మొక్కలు నాటాలని భావిస్తే, వాటిని అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇంకనూ ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సలహాదారులు మైసా శ్రీనివాస్, కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్,పెద్ది వెంకన్న, సునీత దేవి, శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రవీందర్, మధుకర్, మల్లారెడ్డి,ప్రసాద్, రాంబాబు, వెంకటేశ్వర్లు,తొలేం వెంకటేశ్వర్లు, ఎస్ శ్రీనివాస్ రెడ్డి, విద్యాసాగర్, వెంకట్, రవి, సోమ రవి, జగదీష్, రమేష్, కృష్ణమూర్తి, దామోదర్, భరత్, కృష్ణమోహన్, రాధాకృష్ణ, పగడయ్య, దామోదర్ రెడ్డి, నరేష్ రెడ్డి, బూర్ల ప్రభాకర్, ఐలేష్, నాగరాజు, బందెల రాజు, శ్రీనివాస్, నేరెళ్ల రాజు, మంగీలాల్,రవి కుమార్, మధు, డాక్టర్ సాయి కిరణ్, మహిళలు పిల్లలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు ఘన నివాళి ప్రతినెల మొదటి వారంలో అంబేద్కర్ విగ్రహానికి పూల అలంకరణ

ట్రైనెట్ న్యూస్ 03 ఆగస్ట్ 2026

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ ప్రతి నెల మొదటి వారంలో నిర్వహించే పూల అలంకరణ కార్యక్రమాన్ని గురువారం గిద్దలూరు పట్టణంలోని ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.
మార్కాపురం జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని



నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు పెరిక జయరావు, మార్కాపురం జిల్లా మాల ఉద్యోగుల అధ్యక్షులు గోపన బోయిన శామ్యూల్ రాజ్, గిద్దలూరు నియోజకవర్గం మాలల జేఏసీ అధ్యక్షులు శ్రీధర్ల రమేష్ బాబు, ఎస్సీ నాయకులు



తాటిగిరి ప్రభాకర్ రావు, పి. చిట్టిబాబు, తాటగిరి పుష్పరాజు, పందిటి జేమ్స్ పాల్, బీసీ నాయకులు కొత్తపల్లి రాజా బాయ్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ అహరోన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా
## మెట్టుగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ రాజేందర్ యాదవ్ ఆఫీస్ వద్ద.





హైదరాబాద్ ట్రైన్ నైట్ న్యూస్నవంబర్3/09/2026
చరిత్రకే ఒక్కడు ప్రజల మనసులో చిర స్థాయి గా నిలిచిన మహా నేత డాక్టర్ వైఎస్ ఆర్ గారి17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు సికింద్రాబాద్ ఇంచార్జి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ ఆడం సంతోష్ కుమార్ మరియు సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ అర్పింస్తున్నాము
ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ బెన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహ నాయక్, ప్రభాకర్, జాక్, శ్రీనివాస్ , నర్సింగ్ ,జిత్తు, లక్ష్మి నారాయణ, లింగం, పొట్టి శ్రీను, కంటయ్య, అంజయ్య మహిళా నాయకురాలు భారతి, ఎలిజబెత్, రూతు క్లారి, సుజాత, నిర్మల, కస్తూరి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలన వైఫల్యాలను ఎండగడుతూ BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు పద్మారావు నగర్ చౌరస్తాలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వంట వార్పు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్,3.
కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలన వైఫల్యాలను ఎండగడుతూ దీ=ూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్ యాదవ్ గార్ల పిలుపు మేరకు పద్మారావు నగర్ చౌరస్తాలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దీ=ూ పార్టీ పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు... మహిళకు 2500 ఆర్థిక సహాయం,కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం,విద్యార్థినులకు ఉచితంగా స్కూటీలు ఇస్తామని ఎన్నికల సమయం లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న తర్వాత కూడా రాష్ట్రంలో హామీల్ని నెరవేర్చలేదని పవన్ కుమార్ విమర్శించారు ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని అందుకు



నిరసనగా పద్మ రావు నగర్ డివిజన్ లో 4 రోజుల పాటు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్ డే లీగ్ ఛాంపియన్ మ్యాచ్‌లో ధ్రువ్ XI సి.సి. జట్టు అద్నాన్ సి.సి.తో తలపడింది.







హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
వియాన్ అగర్వాల్ బ్యాటింగ్.. దీపక్ కుమార్ స్పిన్‌తో ధ్రువ్ XI సి.సి.కు ఉత్కంఠ విజయంమొదట బ్యాటింగ్ చేసిన ధ్రువ్ XI సి.సి. జట్టు 47 ఓవర్లలో 224 పరుగులకు ఆలౌటైంది. వియాన్ అగర్వాల్ 87 బంతుల్లో 7 ఫోర్లతో 76 పరుగులు చేయగా, సిద్ధార్థ నాగుల 46 బంతుల్లో 4 ఫోర్లతో 31 పరుగులు చేశాడు.225 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అద్నాన్ సి.సి. జట్టు 49 ఓవర్లలో 221 పరుగులకు ఆలౌటైంది. దీంతో ధ్రువ్ XI సి.సి. 3 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది.
ధ్రువ్ XI బౌలర్లలో దీపక్ కుమార్ 10 ఓవర్లలో 52 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టగా, బి. నిద్విత్ క్రిష్ 9 ఓవర్లలో 32 పరుగులు ఇచ్చి 2 వికెట్లు సాధించాడు.
జట్టు సమష్టి స్ఫూర్తితో అద్భుత విజయాన్ని సాధించిన ఆటగాళ్లను ధ్రువ్ XI సి.సి. అధ్యక్షుడు ఎల్. మహేశ్వర్ రావు, ఉపాధ్యక్షుడు ఎల్. శివరామ్ ప్రసాద్, కార్యదర్శి ఎల్. గంగాధర్ తిలక్ అభినందించారు.

## మద్యం సేవించి న్యూసెన్స్.. స్వచ్ఛ భారత్ సేవలే శిక్ష..
## ఇద్దరు యువకులతో పాటు మరో వ్యక్తికి న్యాయస్థానం వినూత్న శిక్ష..

నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3 :
మద్యం సేవించి బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. నాచారం అంబెద్కర్ నగర్ లో మద్యం సేవించి న్యూసెన్స్ చేసిన లడ్డ భాను (29), చిల్కా నగర్ కు చెందిన వంశీకృష్ణ (21), అభిషేక్ బిస్వాల్ (20) లను పోలీసులు కేసు నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయమూర్తి ముగ్గురికి రెండు రోజుల పాటు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో కమ్యూనిటీ సర్వీస్ చేయాలని శిక్ష విధించారు. మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించడం వ్యక్తిగత తప్పిదమే కాకుండా సమాజానికి అసౌకర్యం కలిగించే చర్య అని పోలీసులు పేర్కొన్నారు. నేరానికి కేవలం శిక్ష విధించడమే కాకుండా, సమాజ సేవ ద్వారా బాధ్యతను గుర్తు చేయాలనే ఉద్దేశంతో ఈ తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది. యువత మద్యం, న్యూసెన్స్ కు దూరంగా ఉండి ప్రజా ప్రదేశాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని





పోలీసులు సూచించారు. స్వేచ్ఛతో పాటు సామాజిక బాధ్యత కూడా ప్రతి పౌరుడి కర్తవ్యమేననే సందేశాన్ని ఈ శిక్ష చాటుతోంది.

## వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి..
## నాచారం పోలీస్‌స్టేషన్‌లో శాంతి సమావేశం..



**నిబంధనలు పాటించాలని మండపాల నిర్వాహకులకు పోలీసుల సూచన..**

నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
వినాయక చవితి పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా గురువారం నాచారం పోలీస్ స్టేషన్ లో శాంతి సమావేశం నిర్వహించారు. డీఐ మాన్సింగ్ , ఎస్ఐ లు ప్రభాకర్‌రెడ్డి, గోవర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వినాయక మండపాల నిర్వాహకులతో పలు అంశాలపై చర్చించారు. మండపాల ఏర్పాటులో పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. పండుగ సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ కనెక్షన్లు, వైరింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. పండుగను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులు సూచించారు.

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో వైఫల్యాలపై సమావేశం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్,3.
ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బ్రహ్మాండమైన పాలన చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా ప్రచారం చేసుకుంటుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో వైఫల్యాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ కార్డులను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక ఆచరణ సాధ్యం కాని హామీలనిచ్చి అధికారంలోకి వచ్చాక ఏ విధంగా మోసం చేసిందో ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చార్జిషీట్ ను విడుదల చేశారని తెలిపారు. వారం రోజుల పాటు అన్ని డివిజన్ లలో కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులను ప్రభుత్వం మోసం చేసిన తీరును ప్రజలకు వివరించాలని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం లో చేపట్టిన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు చేస్తూ అవి తామే చేశామని చెప్పుకోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సనత్ నగర్ టిమ్స్, ముసారాం బాగ్ బ్రిడ్జి, సైదాబాద్ బ్రిడ్జి ఎవరి హయాంలో చేపట్టారో ప్రజలకు తెలియదా అని పేర్కొన్నారు. పనులు









పూర్తి కాకుండానే ప్రారంభించాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ, వికలాంగుల పెన్షన్ 6 వేలు చేస్తామని, విద్యార్థినీలకు స్కూటీ లు ఇస్తామని మేనిఫెస్టో లో ప్రకటించలేదా అని ప్రశ్నించారు. స్కాలర్ షిప్ లు, ఫీజు రీ యంబర్స్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల విద్యార్థుల జీవితాలతో ఈ ప్రభుత్వం ఆటలాడుకుంటున్నదని విమర్శించారు. అస్తవ్యస్తమైన పాలనతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ బ్రహ్మాండమైన పాలన చేశామని పెద్ద పెద్ద ప్రకటనలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పాలనను గాలోకొదిలేసి ఢిల్లీలో ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మీ కొట్లాటలు, దోపిడీలతోనే సరిపోయిందని విమర్శించారు. మీ మోసాలను, మీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, మిమ్మల్ని గద్దె దించే వరకు నిరంతరం పోరాడతామని హెచ్చరించారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు టి. శ్రీహరి, కిషోర్, నరేందర్ రావు, లక్ష్మీపతి, ఏసూరి మహేష్, కొండాపురం మహేష్ యాదవ్, సురేష్ గౌడ్, ప్రేమ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రమణ, అనిత, నాగలక్ష్మి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 8న ఓయూ 85వ స్నాతకోత్సవం..

తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3 :
తెలంగాణ రాష్ట్ర విద్యావీచికగా పేరొందిన ఉస్మానియావిశ్వవిద్యాలయం85వస్నాతకోత్సవానికి ముస్తాబవుతోంది. సెప్టెంబర్ 8న ఉదయం 9 గంటలకు ఓయూ ఠాగోర్ ఆడిటోరియంలో స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం తెలిపారు. ఓయూ అతిథి గృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ ఎస్. జితేంద్ర కుమార్ నాయక్, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డితో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు.
తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఓయూ కులపతి శివ ప్రతాప్ శుక్లా స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించనుండగా..భారత్‌బయోటెక్‌వ్యవస్థాపకులు, ఛైర్మన్ డా. కృష్ణ ఎం. ఎల్లా ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవ ప్రసంగం చేయనున్నారు. విశ్వవిద్యాలయంలోని 12 పీఠాలకు (ఫ్యాకల్టీ




లకు) చెందిన వివిధ విభాగాల విద్యార్థులు, పరిశోధకులకు మొత్తం 640 పరిశోధనా డిగ్రీలు (పిహెచ్‌డీలు) ప్రదానం చేయనున్నారు. ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 71 బంగారు పతకాలు అందజేయనున్నారు.

**క్రమశిక్షణకు పెద్దపీట.. ప్రత్యేక ఏర్పాట్లు..**
స్నాతకోత్సవాన్ని విశ్వవిద్యాలయ ప్రతిష్టకు తగ్గట్టుగాఘనంగా,క్రమశిక్షణతో నిర్వహించేందుకు బోధన, బోధనేతర సిబ్బంది, వివిధ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయని వీసీ తెలిపారు. డిగ్రీ, బంగారు పతక గ్రహీతలు, వారి కుటుంబ సభ్యులు, ప్రముఖులు, స్పాన్సర్లు, మీడియా కోసం ప్రత్యేక సీటింగ్, పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.ప్రత్యక్ష ప్రసారం.. ప్రత్యేక సెల్ఫీ పాయింట్లు..కార్యక్రమాన్ని యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, అధికారిక లింక్ ను ముందుగానే వెల్లడిస్తామనిఅధికారులుతెలిపారు.ఆడిటోరియం లో అధికారికంగా అనుమతించిన విశ్వవిద్యాలయ ఫోటోగ్రఫీ, వీడియో చిత్రీకరణకు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. వ్యక్తిగత ఫోటోలు, వీడియోల కోసం ప్రధాన కార్యక్రమ ప్రాంతమైన'వెల్'లోకిప్రవేశించరాదనిసూచించారు. విద్యార్థులు, పరిశోధకులు, వారి కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక ఫోటోగ్రఫీ, సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్నాతకోత్సవ అధికారిక ఛాయాచిత్రాలను అనంతరం ఓయూ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని అధికారులు వెల్లడించారు.

## బీ-కేటగిరీ ఇంజినీరింగ్ సీట్ల అక్రమ రేటిఫికేషన్ రద్దు చేయాలి: గడ్డం ప్రవీణ్ కుమార్..
## అక్రమ అడ్మిషన్లపై సమగ్ర విచారణ జరపాలి: తెలంగాణ స్టూడెంట్స్ యూనిట్..

తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
తెలంగాణ లోని ప్రైవేట్ అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి బీ-కేటగిరీ(మేనేజ్‌మెంట్‌కోటా)సీట్లకేటాయింపుల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ అడ్మిషన్ల రేటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ స్టూడెంట్స్ యూనిట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీజీసిహెచ్ఈ) కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గడ్డం ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. ప్రభుత్వం జారీ చేసిన జివో నం. 74, 75, జీవో నం. 49, అలాగే



24-06-2026న టీజీసిహెచ్ఈ జారీ చేసిన బీ-కేటగిరీ అడ్మిషన్ మార్గదర్శకాలను పలు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు ఉల్లంఘిస్తున్నాయని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. జెఈఈ మెయిన్, టీజీ ఈఏపిసిఈటి లో ప్రతిభ కనబరిచిన పేద, మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. మెరిట్ ఆధారంగా కేటాయించాల్సిన సీట్లను భారీ మొత్తాలకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలపై




అధికారులు తక్షణమే దర్యాప్తు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ జెఏసి పేరును ఉపయోగించుకొని కొన్ని కళాశాలల యాజమాన్యాలను బెదిరిస్తున్న వ్యక్తులపై కూడా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గడ్డం ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తీగల శివకుమార్, ప్రశాంత్, రామకృష్ణ, రమేష్ నాయక్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలపై శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు..

**శాంతియుతంగా, సురక్షితంగా ఉత్సవాల నిర్వహణకు చర్యలు..**
**నిమజ్జన మార్గాల్లో విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మలు తొలగించాలని ఆదేశాలు..**

తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3:
రానున్న గణేష్ చతుర్థి ఉత్సవాలు, విగ్రహ నిమజ్జన ఊరేగింపులను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు సికింద్రాబాద్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ నాన్‌టీచింగ్ ఫంక్షనల్ హాల్‌లో జోనల్ స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. డీసీపీ రక్షిత కె. మూర్తి, ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోలీస్, జీహెచ్ఎంసీ, టీజీఎస్పీడిసిఎల్, హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్ బి, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, 108 అత్యవసర వైద్య సేవల శాఖల అధికారులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పౌర సౌకర్యాలు, విద్యుత్ సరఫరా, బారికేడింగ్, రహదారి మరమ్మతులు, పారిశుద్ధ్యం, అగ్నిమాపక భద్రత, అత్యవసర వైద్యం, ట్రాఫిక్, భద్రతా




ఏర్పాట్లపై అధికారులు సమగ్రంగా చర్చించారు. ప్రధాన నిమజ్జన మార్గాల్లో వాహనాలు, విగ్రహాల ఊరేగింపులకుఆటంకంకలగకుండా వేలాడుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని జీహెచ్‌ఎంసి హార్టికల్చర్ విభాగాన్ని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేసి భద్రపరచాలని టీజీ ఎస్పిడిసిఎల్, ను డీసీపీ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేస్తామని హామీ ఇచ్చాయి. ఉత్సవ నిర్వాహకులు, ప్రజలు పోలీసులతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖలకు సహకరించి గణేష్ ఉత్సవాలు,నిమజ్జనకార్యక్రమాలను ప్రశాంతంగా,




సురక్షితంగా విజయవంతం చేయాలని డీసీపీ కోరారు.

# 4 న కృష్ణస్వామి జయంతి వేడుకలు .



.కృష్ణస్వామి ఉత్సవ కమిటీ సభ్యులు.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3, :**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ ,సెప్టెంబర్,3, ఈ నెల నాలుగవ తేదీన కొరివి కృష్ణస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. BANSILALPET డివిజన్ పరిధి బోయగుడలోని ముదిరాజ్ మహాసభ భవన్ లో కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకులు,సంఘసంస్కర్త, మాజీ మేయర్ దివంగత కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 133 వ జయంతి వేడుకలను బోయగుడాలోని ముదిరాజ్ భవన్లో ఈ నెల 4 వ తేదీ శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,రాష్ట్ర బి సి సంక్షేమ,అభివృద్ధిసంస్థసలహాదారువి.హనుమంతరావు, ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ లు హాజరుకానున్నట్లు తెలిపారు.ఉత్సవ కమిటీ సభ్యులు అధ్యక్షులు జి.దివాకర్ ముదిరాజ్,ఉపాధ్యక్షుడు మన్మోహన్ ముదిరాజ్,ప్రధానకార్యదర్శి కృష్ణమూర్తి ముదిరాజ్,గొడుగు ఆంజనేయులు,సురేందర్,వెంకట్రావు,మంద శ్రీనివాస్,నీలం శ్రీనివాస్,నరేష్ కుమార్,రాజేంద్ర ప్రసాద్,లక్ష్మణరావు, శ్రీనివాస్.

# చదువుల భారంతో కనుమరుగవుతున్న క్రీడలు -- యువత ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం!



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3, :**

తేదీ: 2026 సెప్టెంబర్ 3నేటి విద్యా వ్యవస్థలో విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది. చిన్నప్పటి నుంచే పిల్లలను బడికి పంపి, చదువు... చదువు... చదువు అంటూ కేవలం పుస్తకాల భారంతో వారిపై తీవ్రమైన మానసిక ఒత్తిడి తెస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా, సిలబస్‌లు మరియు ఎన్నో రకాల పుస్తకాలతో విద్యార్థుల మెదళ్లను తింటున్నారే తప్ప, వారి శారీరక దారుఢ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఫలితంగా నేడు సరైన ఆటలు, శారీరక శ్రమ లేక పిల్లలు చిన్న వయసులోనే రకరకాల ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు.

ఆటలు లేకపోవడం వల్ల ముంచుకొస్తున్న ముప్పు:పాఠశాలల్లో కనీసం వ్యాయామ తరగతులు (డ్రిల్స్) కానీ, ఆటల వేళలు కానీ సరిగా నిర్వహించని దుస్థితి నెలకొంది.నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టడం వల్ల విద్యార్థులకు మానసిక ప్రశాంతత కరువై, తిండి సరిగా అరగక రకరకాలరోగాలు చుట్టుముడుతున్నాయి.

కొద్దిసేపు మైదానంలో ఆడితే వచ్చే చెమట, అలసట వల్ల శరీరం దృఢంగా మారుతుంది. కానీ నేడు ఆ అవకాశమే లేకుండా పోయింది.

అన్ని క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది:

కేవలం ఒకే రకమైన ఆట కాకుండా... వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ వంటి అన్ని రకాల సంప్రదాయ మరియు ఆధునిక క్రీడలను పాఠశాల స్థాయి నుంచి ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కేవలం మార్కులు సంపాదించే యంత్రాలుగా కాకుండా, సంపూర్ణ జ్ఞానం, దారుఢ్యం కలిగిన మంచి పౌరులుగా పిల్లలు తయారవ్వాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే క్రీడా రంగానికి పెద్దపీట వేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్రంగా కోరుతున్నారు.

# చిన్ని కృష్ణుల సందడితో మాధురి విద్యాలయంలో జన్మాష్టమి వేడుకలు













**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3, :**

గొల్లప్రోలు పట్టణంలో స్థానిక మాధురి విద్యాలయంలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాధురి విద్యాసంస్థల అధినేత కడారి తమ్మయ్యనాయుడు, ఆయన సతీమణి సీతాదేవి, డైరెక్టర్లు అంజలి, కౌశిక్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేసి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని ఉత్సాహంగా సందడి చేశారు. చిన్ని కృష్ణుడిని ఉయ్యాలలో వేసి ఊపుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాటలు, నృత్య ప్రదర్శనలతో విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా తమ్మయ్యనాయుడు శ్రీకృష్ణుడి జీవితం, ఆయన బోధనలు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మావతి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

**దుర్గాడ విశ్వభారతిలో కృష్ణాష్టమి వేడుకలు..**

గొల్లప్రోలు మండలం దుర్గాడ విశ్వభారతి విద్యాసంస్థలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో సందడి చేసి ఆకట్టుకున్నారు. పాటలు, నృత్యాలతో చిన్నారులు అలరించగా, ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీకృష్ణుని జీవిత విశేషాలు, ఆయన బోధనల ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వి”లక్షణ”-లక్ష్య కళాకారులు బత్తిన విక్రమ్ కుమార్తన నటనతో నవరసాలు పలికించారు

**దర్శకత్వం వహించిన నాటకాలకు పురస్కారాలు**
**సాంస్కృతిక ప్రయాణం బహుముఖ విశేషం**
**కళా రూపకాలకు ప్రముఖుల నుండి ప్రశంసలు**











**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 3, :**

సంస్కృతి-సంప్రదాయ మూలాలను, పరంపరా గత శాస్త్రీయ కళల్ని భద్రంగా కాపాడుకోవడం అనేది యజ్ఞ సమానం. నేటి ఆధునికత పోకడల ప్రపంచానికి అత్యంత ప్రాధాన్యమైనదికూడా. అటువంటి పవిత్రమైన సాంస్కృతిక రక్షణ యజ్ఞానికి ఎవరో ఒకరు కర్తృత్వం వహిస్తే తప్ప ఆ యజ్ఞ ఫలం పది మందికీ పంచలేం. అది ఒక్క సాధన-శోధన-పరశోధన-పరివ్యాప్తి ప్రాతిపదికన సంకల్పంగాఆచమనీయంచేస్తేనే సాధ్యమవుతుంది. అలా సత్సంకల్పం చేసి సంప్రదాయ శాస్త్రీయ నృత్యాల పోషణ యజ్ఞానికి ఎవరో ఒకరు కంకణం కట్టుకోవాలి. అది నేనేయెందుకు కాకూడదు అనుకున్నారు. కాదు! సంసిద్ధులయ్యారు. ఆయనే వి”లక్షణ”-లక్ష్య కళాకారులు బత్తిన విక్రమ్ కుమార్ (విక్రమ్ గౌడ్). కూచిపూడి నర్తకుడు, నాటక దర్శకుడు, అంతర్జాతీయ స్థాయిలో నృత్యోత్సవాలనిర్వాహకుడు,పత్రికాసంపాదకుడు... ఇలా చతుర్విదాభినయంగా సాగిస్తూనే క్రమం తప్పని విక్రమ్ కుమార్ సాంస్కృతిక ప్రయాణం బహుముఖ విశేషమైనది. గజ్జెకట్టి కూచిపూడి పీఠం వరకు విక్రమ్ కుమార్ నాట్య ప్రయాణం బాల్యంలోనే తండ్రి ప్రోత్సా హంతోనే ప్రారంభమైంది. పాఠశాల స్థాయి నుంచే నాట్యంపై అమితమైన ఆసక్తిచూపి ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి కూచిపూడి విభాగంలో అత్యుత్తమ ప్రతిభతో ప్రథమోన్నత(డిస్టింక్షన్) శ్రేణితో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ (ఎం.ఏ.) పూర్తి చేశారు. ఆంధ్రా విశ్వ విద్యాలయంలో స్నాతకోత్తర విద్యను అభ్య సిస్తున్న సమయంలోనే, అక్కడ ప్రత్యేకంగా ‘నృత్య విభాగం’ ఏర్పాటు చేయడంలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించారు. అంతే కాకుండా, కూచిపూడి నృత్య రూపకాలలో ప్రధాన పాత్రలు పోషిస్తూ, విశ్వవిద్యాలయం తరఫున జాతీయ స్థాయి నాటక, నృత్య ఉత్సవాల్లో పాల్గొని ప్రశంసలు అందుకున్నారు. పరిశోధనా రంగంలో విశేష కృషిశాస్త్రీయ నాట్య అభ్యాసంతో పాటు, నాట్య శాస్త్ర పరిశోధనలో ఆయన సృష్టించిన మార్కు-మార్పు అపారమైనది. ఎం.ఏ. కూచిపూడి చదువుతున్న రోజుల్లోనే “కూచిపూడిలో శివ తాండవం-సప్తతాండవాలు”పైలోతైన పరిశోధ నచేశారు.ప్రసిద్ధ కవి పుట్టపర్తి నారాయణాచార్యుల రచనలతో పోల్చుతూ ఆయన సమర్పించిన పరిశోధనా గ్రంథానికి ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి శత శాతం ఆమోదం లభించడం ఆయన పాండిత్యానికి నిదర్శనం. ప్రయోగశీల కొరియోగ్రఫీ, నాటక రంగం సాంప్రదాయ కూచిపూడి సరిహద్దుల్ని దాటకుండానే, ఆధునిక శైలికి అద్దం పడుతూ విక్రమ్ కుమార్ రూపొందించిన కొరియోగ్రఫీ ప్రయోగాలు కళాభిమానుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. సింహాచల వరాహ లక్ష్మీనరసింహ స్వామి చరిత్ర ఆధారంగా రూపుదిద్దుకున్న ప్రయోగాత్మక కూచిపూడి నృత్య రూపకం “చెంచు లక్ష్మీ నరసింహ కల్యాణం” నిజంగా వీక్షణ యోగమే. కూచిపూడి శాస్త్రీయతతో ప్రారంభమై జానపద రూపంతో ముగిసే ఈ అద్భుత ప్రదర్శన దేశవ్యాప్తంగా శతాధిక ప్రదర్శనల భాగ్యంగా భాసిల్లి చరిత్ర సృష్టించింది. స్వచ్ఛగంగా - స్వచ్ఛ భారత్: ‘భగీరథ విలాసం’ ఇతి వృత్తంగా చేసుకుని, పరిశుద్ధమైన తాగునీటి ప్రాముఖ్యతను

పర్యావరణ పరి రక్షణను చాటిచెప్పేలా ఈ నృత్య రూపకాన్ని మలిచారు. మహా విశాఖ వైభవం, శ్రీకృష్ణ లీలలు, సొసైటీ ఫర్ ఫ్యూచర్, యూత్ నెవర్ స్లీప్స్ వంటి నృత్య రూపకాలు ఆయన సృజ నాత్మకతకు అద్దం పడతాయి.

ప్రత్యేకంగా చెప్పాల్సింది

“వందేమాతరం” రంగస్థల నాటకం.. రాష్ట్ర ప్రభుత్వం 2000 వ ఏడాది లో నిర్వహించిన నంది నాటకోత్సవాల్లో ప్రయోగాత్మక నాటకంగా విమర్శకుల విశేష ప్రశంసలు పొందింది.

నాటక రంగంలో శతాబ్ది ప్రతిభ నటన, దర్శకత్వ రంగాల్లోనూ విక్రమ్ కుమార్ తన మార్కును స్పష్టంగా చూపించారు. కన్యాశుల్కం, సత్య హరిశ్చంద్ర, బొబ్బిలి యుద్ధం వంటి చారిత్రక, పౌరాణిక, సామాజిక నాటకాల్లో ప్రధాన పాత్రలు పోషించారు. ఆయన దర్శకత్వం వహించిన నాటకాలు భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం, యూజీసీని న్యాక్ కమిటీ సభ్యులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక రంగానికి ఆయన చేసిన నిరంతర సేవలకుగాను అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి: ఏపీ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవ ఉత్తమ పురస్కారం, బెస్ట్ ప్రమోటర్ ఆఫ్ ఇండియన్ కల్చర్ అవార్డు పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ డ్యాన్స్ కాంగ్రెస్ ఎక్సలెన్సీ అవార్డు (ఒడిస్సా గవర్నర్ చేతుల మీదుగా). రాష్ట్రీయ కళాపోషక్ సమ్మాన్ (కేంద్ర న్యాయ శాఖ మంత్రి చేతుల మీదుగా) జగదేవ్ ఎక్సలెన్సీ అవార్డు నాట్య కళాపోషక అవార్డు. 39వ

పీఆర్ఎస్ఐ జాతీయ సదస్సులో ‘బెస్ట్ ఎన్జీవో ఫర్ సీఎస్ఆర్’ పురస్కారం అందుకున్నారు.

# శ్రీ త్యాగరాయగానసభ లో నేడు జరిగిన సంగీత విభావరిలు

























**హైదరాబాద్, చిక్కడపల్లి,ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 3 :**

హైదరాబాద్, చిక్కడపల్లి,ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 3 : ఈ కార్యక్రమాలు అన్నీ trinet live మరియు గానసభ టీవీ ,యూట్యూబ్ చానెల్ లో ప్రత్యక్ష ప్రసారం జరిగాయి, లైవ్ లింక్ కోసం యూట్యూబ్ లో trinet live అని టైప్ చేస్తే అన్ని కార్యక్రమాలు చూడవచ్చు











Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136